www.prajasakti.com

ప్రజాశక్తి

సోమవారం 6 మే 2024 | 8 పేజీలు

వైఎస్ఆర్

అన్నమయ్య

పోస్టల్ బ్యాలెట్ ప్రారంభం

నేడు, రేపు పోలింగ్ ప్రక్రియ కొనసాగింపు

రాయచోటి డైట్ కేంద్రంలో ఓటు వేయడానికి నిల్చున్న ఉద్యోగులు

కడప గాంధీనగర్ పాఠశాలలో ఓటు వేస్తున్న మహిళా ఉద్యోగి

ప్రజాశక్తి-యంత్రాంగం

వైఎస్ఆర్, అన్నమయ్య జిల్లాల్లోని వేర్వేరు ప్రాంతాల్లో ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌ను ఆదివారం ప్రారంభించారు. ఆయా నియోజకవర్గ కేంద్రంలో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ కేంద్రాల్లో పిఒ, ఎపిఒ, ఒపిఒ, మైక్రో అబ్జర్వర్లకు పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ నిర్వహించారు. ఆయా కేంద్రాలను వైఎస్ఆర్, అన్నమయ్య జిల్లాల ఎన్నికల అధికారులు విజయ్‌రామరాజు, అభిషిక్త్ కిషోర్ పోలింగ్ విధానాన్ని, అక్కడ ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఫెసిలిటేషన్ కేంద్రంలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఓటింగ్‌లో పాల్గొనే ఉద్యోగులకు, సిబ్బందికి ఇబ్బందులు లేకుండా ప్రశాంతంగా ఓటింగ్ చేసేలా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అక్కడి అధికారులను ఆదేశించారు. ఉదయం 9 నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఓటు హక్కును వినియోగించుకున్నారు. సోమ, మంగళవారాల్లోనూ పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ కొనసాగనుంది.

నేడు అత్యవసర సేవలందించే వారికి పోలింగ్

సార్వత్రిక ఎన్నికల విధుల్లో పాల్గొనే పోలీసు సిబ్బంది అత్యవసర సేవలు అందించేవారికి సోమవారం పోస్టల్ బ్యాలెట్ పోలింగ్‌ను నిర్వహించనున్నారు. ఎన్నికల విధుల్లో పాల్గొంటూ పోస్టల్ బ్యాలెట్ కోసం దరఖాస్తు చేసుకున్న జిల్లాల్లో ఓటు హక్కు కలిగిన వారందరూ ఆయా నియోజకవర్గాలలోని ఫెసిలిటేషన్ కేంద్రాలలో, ఇతర జిల్లాలో ఓటు హక్కు కలిగిన వారు జిల్లా కేంద్రంలోని స్థాయి ఫెసిలిటేషన్ కేంద్రంలో పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకోవాలని, ప్రశాంతంగా ఓటింగ్ ప్రక్రియ జరిగేలా అందరూ సహకరించాలని జిల్లా ఎన్నికల అధికారులు పేర్కొన్నారు. పోలింగ్ కేంద్రం వద్ద ఎలాంటి ఘటనలు చోటు చేసుకోకుండా పోలీసు అధికారులు బందోబస్తును ఏర్పాటు చేశారు.

నియోజకవర్గాల వారీగా పోలింగ్ శాతం

అన్నమయ్య, వైఎస్ఆర్ జిల్లాలోని నియోజకవర్గాల వారీగా పోలింగ్‌ను పరిశీలిస్తే.. జిల్లా వ్యాప్తంగా 14,389 మందికి గాను 10,230 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. 71.10 శాతం శాతంగా నమోదైంది. అన్నమయ్య జిల్లాలోని రాజంపేటలో 1547 మందికి గాను 1386 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. 89.59 శాతంగా నమోదైంది. రైల్వేకోడూరులో 1114 మందికి గాను 899 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. 80.70 శాతం నమోదైంది. రాయచోటిలో 2256 మందికి గాను 1894 మంది ఓటు వేయగా 89.18 శాతం, తంబళ్లపల్లెలో 1504 మందికి గాను 998 మంది ఓటు వేయగా 66.36

2లో

ప్రజల భూములపై

కన్నేసిన జగన్

అంగళ్లు ప్రజాగళం సభలో మాట్లాడుతున్న నారా చంద్రబాబునాయుడు

- దోపిడీకి చిరునామా పెద్దిరెడ్డి కుటుంబం
- అంగళ్లు ప్రజాగళం సభలో టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు

ప్రజాశక్తి-మదనపల్లె

ప్రజల భూములపై సిఎం జగన్‌మోహన్‌రెడ్డి కన్నేశారని టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు అన్నారు. అన్నమయ్య జిల్లా అంగళ్లులో ప్రజాగళం సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పజల భూములపై కన్నేసి ల్యాండ్ టైటిలింగ్ చట్టాన్ని తీసుకువచ్చి వేల ఎకరాలు ఆయన ఖాతాలో వేసుకున్నాడన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే ఈ చట్టాన్ని రద్దుచేసి ఆయన ఆటలు కట్టిస్తామన్నారు. నియోజవర్గంలో జరుగుతున్న భూదందా, ఇసుక మాఫియా అరికట్టి ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. నేను సంక్షేమం చేసేవాడినే కానీ తీసేవాడిని కాదని ప్రజలకు భరోసా కల్పించారు. జగన్ నవరత్నాలు అంటూ ప్రజలను నమ్మించి ఆ పేరుతో తొమ్మిది మాఫియా సామ్రాజ్యాలు నెలకొల్పారని పేర్కొన్నారు. ఇసుక, మద్యం భూ, మైనింగ్ మాఫియా, హత్యా రాజకీయాలు, ప్రజల ఆస్తుల కబ్జా, ఎర్ర చందనం స్మగ్లింగ్, దాడులు, కేసులు, శవరాజకీయాలు చేయడమే పనిగా పెట్టుకున్నారని ఆరోపించారు. జగన్ ప్రతి ఎన్నికలకు శవ రాజకీయాలు చేస్తున్నారన్నారన్నారు. గతంలో బాబాయ్ హత్య, కోడి కత్తి డ్రామాలాడారన్నారు. ఈసారి గులక రాయి డ్రామా మొదలు పెట్టారని ఇవి ప్రజలు నమ్మరని పేర్కొన్నారు. ఇళ్ల వద్ద పింఛన్ పంపిణీ చేయకుండా వృద్ధులకు చంపి రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నారన్నారు తంబళ్లపల్లి నియోజకవర్గంలోని వేపూరికోటకి చెందిన ఓ నిండు గర్భిణి నీళ్ల అడిగిన పాపానికి వైసిపి నాయకులు ఆమెను దారుణంగా కొట్టారని కొట్టిన వారిపై పోలీసులు కేసు ఎందుకు నమోదు చేయలేదని పోలీసుల్ని ప్రశ్నించారు. ప్రభుత్వం రాగానే

2లో

రాష్ట్రంలో అభివృద్ధి శూన్యం

- ఉచిత రేషన్ నిలిపేయడం అన్యాయం
- 25 లక్షల ఇళ్లకు పట్టాలకే పరిమితం
- కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్

ప్రచార సభలో మాట్లాడుతున్న రాజ్‌నాథ్‌సింగ్

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

ముఖ్యమంత్రి వైఎస్ జగన్ రూ.13.5 లక్షల కోట్లు అప్పు చేసి రాష్ట్రాన్ని ఏమి అభివృద్ధి చేశావో చెప్పాలని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ అన్నారు. ఆదివారం వైఎస్ఆర్ జిల్లాలోని ఎర్రగుంట్లలోని ఎకెఆర్ కల్యాణ మండపంలో ఎన్‌డిఎ ఎన్నికల ప్రచారసభ, కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ కరోనా తర్వాత కేంద్రం పంపిణీ చేస్తున్న ఐదు కిలోల ఉచిత రేషన్‌బియ్యంను నిలిపేయడం విడ్డూరంగా ఉందన్నారు. రాష్ట్రంలో 58 వేల కోట్లతో ఎన్‌హెచ్ పనులు జరుగుతున్నాయని చెప్పారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించాయని, ముఖ్యమంత్రి వైఎస్ జగన్ సొంత జిల్లా మొదలుకుని రాష్ట్రవ్యాప్తంగా మాఫియా రాజ్యం నడుస్తోందని విమర్శించారు. రాష్ట్రంలో లిక్కర్ మాఫియా, ఇసుక మాఫియా, మైన్స్ మాఫియాలు రాజ్యం చేస్తున్నాయన్నారు. రాష్ట్రంలో అసెంబ్లీ, పార్లమెంట్

2లో

ఓటుకు నోటు

- నగదు పంపిణీలో టిడిపి దూకుడు
- కడపలో ధన రాజకీయానికి శ్రీకారం
- పోస్టల్ ఓటరుకు రూ.2,000
- సాధారణ ఓటరుకు రూ.వెయ్యి

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

సార్వత్రిక ఎన్నికల్లో ప్రలోభాల పర్వానికి తెరలేచింది. ప్రతి ఎన్నిక ముందురోజు ఓటుకు నోటు పంపిణీ చేయడం పరిపాటి. ప్రస్తుత ఎన్నికల్లో ప్రతిపక్ష టిడిపి ఓటర్లను ప్రలోభపెట్టేందుకు 10 రోజుల ముందే శ్రీకారం చుట్టింది. ఓటుకు నోటు పంపిణీలో ప్రతిపక్ష టిడిపి దూకుడుగా ముందుకు సాగుతోంది. ఆది, సోమవారాల్లో పోస్టల్ ఓటింగ్ నేపథ్యంలో అధికార, ప్రతిపక్ష పార్టీల అభ్యర్థులు పోస్టల్ ఓటుకు సాధారణ ఓటరుకు పెద్దఎత్తున నగదు పంపిణీకి శ్రీకారం చుట్టింది.

కడప అసెంబ్లీలో ఓటుకు నోటు పంపిణీ సాగుతోంది. కడప పార్లమెంట్ పరిధిలో కడప, కమలాపురం, మైదుకూరు, ప్రొద్దుటూరు, జమ్మలమడుగు, పులివెందుల బద్వేల్ అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. కడప అసెంబ్లీలో 2,83,543 మంది ఓటర్లు ఉన్నారు. జిల్లాలోని కడప, మైదుకూరు, ప్రొద్దుటూరు అసెంబ్లీ స్థానాల్లో హోరాహోరీ పోటీ నెలకొంది. ఇటువంటి అసెంబ్లీ స్థానాల్లో పెద్దఎత్తున ఓటుకు నోటు పంపిణీ పెద్దఎత్తున నడిచే అవకాశం ఉంది. కడప అసెంబ్లీలో వైసిపి తరుపున డిప్యూటీ సిఎం ఎస్.బి. అంజాద్‌బాషా, టిడిపి తరుపున బరిలో నిలిచిన ఆర్.మాధవి ఎన్నికను సీరియస్‌గా తీసుకోవడంతో హోరాహోరీ

2లో

రాష్ట్రంలో అభివృద్ధి..

(మొదటిపేజీ తరువాయి) ఎన్నికలు జరుగుతున్నాయని, భవిష్యత్‌లో ఒకే దేశం..ఒకేఎన్నిక నిర్వహణ కోసం పాటు పడతామని తెలిపారు. రాష్ట్రానికి 25 లక్షల ఇళ్ల మంజూరు చేస్తే పట్టాలకే పరిమితం చేయడం దారుణమని విమర్శించారు. రాష్ట్రంలో టిడిపి, బిజెపి, జనసేనతో కూడిన ఎన్‌డిఎ సర్కారు రాబోతోందనే విశ్వాసం ఉందని తెలిపారు. అంతకుముందు జమ్మలమడుగు బిజెపి అసెంబ్లీ అభ్యర్థి సి.ఆదినారాయణరెడ్డి, టిడిపి పార్లమెంట్ అభ్యర్థి సి.భూపేష్‌రెడ్డి ప్రసంగించారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు శశి భూషణ్‌రెడ్డి, యల్లారెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఓటుకు నోటు..

(మొదటిపేజీ తరువాయి) పోరు సాగుతోంది.

ఓటుకు రూ.వేలు!

కడప అసెంబ్లీ పరిధిలోని రామకృష్ణనగర్, బుడ్డాయపల్లి, దేవునికడప, నకాష్ తదితర ప్రాంతాల్లో పోస్టల్, సాధారణ ఓటర్లకు నగ దు చెల్లింపులు చేస్తోంది. శుక్రవారం, శనివారం ఉదయం పోస్టల్ ఓటుకు రూ.2,000, సాధారణ ఓటుకు రూ.1,000 చొప్పున చెల్లించింది. వైసిపి ఓటుకు నోటు పంపిణీ వ్యవహారం కని పించకపోవడం గమనార్హం. ప్రతిపక్ష టిడిపి ఓటుకు నోటుకు పంపిణీ చేస్తే అధికార వైసిపి నుంచి ఎటువంటి సంకేతాలు లేకపోవడం గమనార్హం.

పోస్టల్ బ్యాలెట్ ..

(మొదటిపేజీ తరువాయి) శాతంగా, పీలేరులో 2434 మందికి గాను 1702 మంది ఓటు వేయగా 69.93 శాతంగా, మదనపల్లెలో 3188 మందికి గాను 1445 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. 45.33 శాతంగా నమోదైంది.

వైఎస్ఆర్ జిల్లాలో నియోజకవర్గాల వారీగా పోలింగ్‌ను పరిశీలిస్తే...జిల్లా వ్యాప్తంగా 16540 మందికి గాను 13062 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. 84.28 శాతం శాతంగా నమోదైంది. మైదుకూరులో 1335 ఓట్లకు గాను 1325 ఓటు హక్కును వినియోగించుకున్నారు. 98.87 శాతంగా నమోదయింది. బద్వేలులో 2247 మందికి గాను 1695 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. 87.24 శాతంగా నమోదైంది. జమ్మలమడుగులో 1,632కు గానూ 1,503 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. 92 శాతంగా నమోదైంది. పులివెందులలో 1835 ఓట్ల గాను 1608 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. 87.63 శాతంగా నమోదైంది. కడపలో 3209 ఓట్లకు గాను 2700 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. 84.14 శాతంగా నమోదైంది. కమలాపురంలో 1290 ఓట్లకు గాను 1010 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. 78.29 శాతంగా నమోదైంది. ప్రొద్దుటూరులో 1342 మందికి గాను 1299 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. 94.34 శాతంగా నమోదైంది.

ప్రజల భూములపై..

(మొదటిపేజీ తరువాయి) తంబళ్లపల్లి నియోజకవర్గంలో ఫుడ్ ప్రాసెసింగ్, టమోటా ప్రాసెసింగ్ మరికొన్ని కంపెనీలు తీసుకువచ్చి ప్రజలను నిరుద్యోగులను రైతులను ఆదుకుంటామన్నారు. ఉమ్మడి అభ్యర్థి జయచంద్రారెడ్డి మాట్లాడుతూ మన నియోజకవర్గం ఎంతో వెనుకబడిందని ఇలాంటి నియోజకవర్గంలో నిరుద్యోగ యువతకి మా నాయకులు చంద్రబాబు నాయుడు సహకారంతో కంపెనీలు తీసుకోవస్తానని తెలిపారు. ఉపాధి అవకాశాలు కల్పిస్తానన్నారు. రైతులకు టమోటా ఆధారిత కేంద్రాలు కోల్డ్ స్టోరేజీలు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించే విధంగా ముందుకు సాగతానన్నారు. రాజంపేట ఉమ్మడి బిజెపి అభ్యర్థి మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్‌రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో పెద్దిరెడ్డి అరాచకాలు దౌర్జన్యాలు దాడులు ఎక్కువ అయ్యాయని ప్రజలు తెలుసుకొని ఓటు వేయాలని కోరారు. అభివృద్ధి కావాలంటే మా వైపు నిలవాలని దౌర్జన్యాలకు దాడులకు పాల్పడే వారిని తరిమికొట్టాలని ప్రజలకు పిలుపునిచ్చారు. కచ్చితంగా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అవుతారని ఆయన వెంటనే రాష్ట్రంలో జరుగుతున్న దాడులు దౌర్జన్యానికి అడ్డుకట్ట వేస్తారన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి పర్వీన్ తాజ్, తంబళ్లపల్లి నియోజకవర్గం సమన్వయకర్త మల్లికార్జునాయుడు, ఆరు మండలాల టిడిపి కన్వీనర్లు, మాజీ ఎంపిటిసి, సర్పంచ్‌లు, మాజీ జడ్‌పిటిసిలు, నాయకులు, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

వడదెబ్బతో పారిశుధ్య కార్మికుడు మృతి

- నివాళులర్పించిన నాయకులు, అధికారి

ప్రజాశక్తి - కడప అర్బన్

సౌత్ జోన్ లో పారిశుధ్య కార్మికుడిగా పని చేస్తున్న అరిగేల లక్షమయ్య(50) వడదెబ్బ తగిలి మృతి చెందాడు. శనివారం శంకరాపురంలోని మృతిని ఇంటి వద్ద ఈ సంఘటన చోటు చేసుకుంది. విషయం తెలుసుకున్న మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు అనుబంధం) నగర అధ్యక్షులు సుంకర రవి, నగరపాలక సంస్థ ఆరోగ్య అధికారి, జోన్ సిబ్బందితో కలిసి మృతదేహాన్ని ఆదివారం సందర్శించి నివాళులర్పించారు. మృతుని కుటుంబ సభ్యులకు సంతాపాన్ని తెలిపారు. వారికి మనో ధైర్యాన్ని కల్పించారు. ప్రభుత్వం తరపున నుంచి వారికి రావాలసిన మట్టి ఖర్చు, ఇతర బెనిఫిట్స్ వచ్చేందుకు తగు చర్యలు తీస ుకుంటామని అధికారి హామీ ఇచ్చారు.

నివాళులర్పిస్తున్న మున్సిపల్ యూనియన్ నాయకులు

'మానవత' సేవలు అభినందనీయం

మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ట్రస్ట్ అధ్యక్షులు ప్రభాకర్

ప్రజాశక్తి - కడప అర్బన్

నగరంలో రోజురోజుకూ పెరిగిపోతున్న ఉష్ణోగ్రతలను దృష్టిలో పెట్టుకుని సామాన్య ప్రజలకు చల్లటి మజ్జిగ, తాగునీరు అందించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన 'మానవత' సంస్థ సేవలు అభినందనీయమని సూర్య చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు డాక్టర్ ఎం. ప్రభాకర్ కొనియాడారు. ఆదివారం కడప మున్సిపల్ ఆఫీస్ దగ్గర ఏర్పాటు చేసిన మజ్జిగ చలివేంద్రాన్ని ప్రారంభిస్తూ, ఇలాంటి ప్రజాపయోగ కార్యక్రమాలు చేయడం వల్ల స్వచ్ఛంద సంస్థల గౌరవం మరింత ఇనుమడుస్తుందని పేర్కొన్నారు. పేదలకు ఉపయోగపడేలా శాంతి రథాలు, పేద విద్యార్థులకు ఉపకార వేతనాలు, బాడీ ఫ్రీజర్ బాక్సులు వంటి అనేక సేవలు అందిస్తున్న 'మానవత ' సంస్థ తనదైన ప్రత్యేకతను నిలబెట్టుకుంటూ వస్తోందని అన్నారు. మానవత సంస్థ కార్యక్రమాలను ఎప్పటికప్పుడూ విస్తరించుకుంటూ పోవడానికి కారకులైన ఆ సంస్థ అధ్యక్షులు డాక్టర్ రామాంజనేయ రెడ్డిని అభినందించారు. ఃకార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా హాజరైన డాక్టర్ నాగమహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ నిరంతరం సామాన్యుల యోగక్షేమాల కోసం పాటుపడగలిగినవే నిజమైన స్వచ్ఛంద సేవా సంస్థలని, అలాంటి వాటిలో 'మానవతా ' ఒకటని పేర్కొన్నారు. కార్యక్రమంలో మానవత సంస్థ కార్యదర్శి డాక్టర్ సుబ్బరాయుడు, రాతల గోపి పాల్గొన్నారు.

'రోబోటిక్' మోకాలి మార్పిడి ఆపరేషన్లు విజయవంతం

- డాక్టర్ విద్యాసాగర్‌రెడ్డి

ప్రజాశక్తి - కడప అర్బన్

రాయలసీమలో మొట్టమొదటిసారిగా విద్యాసాగర్ హాస్పిటల్, కడపలో రోబోటిక్ టెక్నాలజీని ఉపయోగించి 100 మోకాలి కీళ్ల మార్పిడి శస్త్రచికిత్సలను విజయవంతంగా నిర్వహించామని డాక్టర్ సి.విద్యా సాగర్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఆసుపత్రిలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2009లో సంప్రదాయ పద్ధతిలో (కన్వెన్షనల్) మోకాలి మార్పిడి శస్త్రచికిత్సలు ప్రారంభించామని చెప్పారు. మెరుగైన ఫలితాలకొరకు 2019లో కంప్యూటర్ నావిగేషన్ టెక్నాలజీని పరిచయం చేశామని పేర్కొన్నారు. అత్యాధునిక ప్రపంచస్థాయి రోబోటిక్ టెక్నాలజీ ని 2024 లో రాయలసీమ లో మొట్టమొదటిగా కడప నగరానికి తీసుకువచ్చామని తెలిపారు. రోబోటిక్ టెక్నాలజీ ని ప్రారంభించిన అనతి కాలంలోనే ప్రజలకు టెక్నాలజీ ద్వారా కలిగే మెరుగైన ఫలితాలపై అవగాహన కల్పించడం, తద్వారా 100 రోబోటిక్ మోకీలు మార్పిడి శస్తచికిత్సలను విజయవంతంగా పూర్తి చేశామన్నారు. పేషెంట్స్ కూడా ఈ విధానం ద్వారా గమనించిన సత్ఫలితాలను వివరిస్తూ వారి ఆనందాన్ని పంచుకున్నారు. రోబోటిక్ టెక్నాలజీ ద్వారా ప్రతి పేషెంట్ కి పర్సనలైజ్డ్ ప్లానింగ్ ద్వారా మోకాలి 3డి ఇమేజెస్ సహాయంతో, సర్ఫేస్ మాపింగ్ ద్వారా సబ్-మిల్లిమీటర్ స్థాయిలో 100 శాతం కచ్చితత్వంతో మోకాలి పరికరాన్ని అమర్చుతామని తెలిపారు. పూర్తిస్థాయిలో కాలు అలైన్మెంట్ కచితత్వంతో కూడిన స్థిరత్వం సాధ్యపడుతుందని చెప్పారు. ఊబకాయం ఉన్నవారు, ఎక్కువ మోకీలు అరుగుదల ఉన్నవారు, తక్కువ వయసులో మోకాలి మార్పిడి అవసరమైన వారు, మోకీలు దగ్గర మెటల్స్ ఉన్నవారు ఈ టెక్నాలజీ ద్వారా మెరుగైన దీర్ఘకాలిక ప్రయోజనాలు పొందవచ్చని వివరించారు. దీనిద్వారా పేషెంట్ తక్కువ కాలంలోనే రికవరీ, మోకీలు పరికరాలు ఎక్కువ కాలం మన్నిక, సాధారణ మోకీలు అనే భావన, తక్కువ బ్లడ్, టష్యూ లాస్ వంటి అనేక ప్రయోజనాలు ఉన్నాయని పేర్కొన్నారు. ఇంపోర్టెడ్ హైఫ్లెక్స్ మోకీలు పరికరాలు వాడడం ద్వారా అధిక మోకీలు మడకను పొందవచ్చని వివరించారు. కొన్ని సంవత్సరాలుగా 6000 లకు పైబడి మోకీలు శస్త్రచికిత్సలు చేసిన అనుభవంతో పాటు అత్యాధునిక ప్రపంచస్థాయి రోబోటిక్ టెక్నాలజీ వినియోగంతో మరింత సత్ఫలితాలు సాధించామని తెలిపారు. రోబోటిక్ టెక్నాలజీని మొట్టమొదటగా రాయలసీమకు తీసుకురావడం ద్వారా, సుదూర ప్రాంతాలకి, సిటీలకు వెళ్లనవసరం లేకపోవడంతో కడప జిల్లా నుంచే కాకుండా ఇతర రాయలసీమ జిల్లాల నుంచి కూడా విద్యా సాగర్ హాస్పిటల్ కడపకు వచ్చి ఈ టెక్నాలజీ ని వినియోగించుకుని సత్ఫలితాలని పంచుకున్నందునకు గర్వంగా ఉందని తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ శ్రీలక్ష్మి, హాస్పిటల్ సిబ్బంది, కడప నగరానికి చెందిన ప్రముఖ డాక్టర్స్, మిత్రులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు. కడప లయన్స్ క్లబ్, రాయలసీమ టూరిజం అండ్ కల్చరల్ సొసైటీ, ఇంటాక్ ప్రతినిధులు విద్యాసాగర్ హాస్పిటల్ వారు చేసిన విశేషకృషిని అభినందిస్తూ డాక్టర్ విద్యాసాగర్‌ని, హాస్పటల్ సిబ్బందిని సత్కరించారు.

వంద రోబోటిక్ ఆపరేషన్లు పూర్తి చేసుకున్న సందర్భంగా కేక్ కట్ చేస్తున్న విద్యాసాగర్‌రెడ్డి

మాట్లాడుతున్న ప్రవీణ్‌కుమార్

మట్టి తరలింపులో రెవెన్యూ అధికారుల చేతివాటం : కెవిపిఎస్

ప్రజాశక్తి-కలసపాడు

మండలంలో వివిధ రకాల పనులకు చెరువులు, ఇతర ప్రాంతాల నుంచి మట్టి తరలించడంలో తహశీల్దార్, విఆర్ఎ, విఆర్ఓలు, రెవెన్యూ ధికారులు అధికారులు చేతివాటం ప్రదర్శిస్తున్నారని, మండల కెవిపిఎస్ నాయకులు ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు. ఆదివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలంలో పేదలు తమకు అవసమైనప్పుడు ఒకటి లేక రెండు ట్రాక్టర్లు మట్టి తోలుకుంటే వెంటనే అనుమతులు అడిగే రెవెన్యూ అధికారులకు బడా వ్యక్తులు ప్రొక్లైన్ లోడి ట్రాక్టర్లతో తరలిస్తుంటే పట్టీ పట్టనట్లుగా వ్యవహరించడం సరైంది కాదన్నారు. సంబంధిత విఆర్ఓలు, విఆర్ఎలు కూడా వ్యవహరిస్తున్నారని, ఇందులో ఎవరెవరు ఎంత వాటా తీసుకుంటున్నారో వారికే తెలుసని ఈ సందర్భంగా వారు తెలిపారు. వేసవి కాలంలో గృహాల నిర్మాణానికి అయితేనేమి సారవంతమైన భూముల కోసం ప్రజలకు, రైతులకు, రెవిన్యూ యంత్రాంగం సహకరించాలని వారు అన్నారు. సమావేశంలో మండల వ్యవసాయ కార్మిక నాయకులు సుదర్శన్, సుబ్బరాయుడు పాల్గొన్నారు.

పుష్పగిరి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

ప్రజాశక్తి - వల్లూరు

దక్షిణకాశి పవిత్ర పుణ్యక్షేత్రం పుష్పగిరిలో హరిహరుల బ్రహ్మోత్సవాలు ఆదివారం వైభవోపేతంగా ప్రారంభం అయ్యాయి. చెన్నకేశవస్వామి ఆలయ అర్చకులు వైద్యనాధేశ్వర స్వామి ఆలయ అర్చకులు శాస్త్రోక్తంగా స్వామి వార్లకు పూజలు నిర్వహించేందుకు అన్ని సిద్ధం చేశారు. ఈనెల 14 వరకు వరకు బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తారు. ఆదివారం ఉదయం వైద్యనాధేశ్వర స్వామికి గణపతి పూజ, పుణ్యాహవచనం , అఖండ దీపారాధన, రక్షాబంధనం, అంకురారోపణ చేశారు. 6న గణపతి పూజ, రుద్రాభిషేకం, కుంకుమార్చన, అగ్ని ప్రతిష్టాపన, నవకల్శం స్థాపన, ధ్వజ తంభరోహణ, తీర్థప్రసాదుల వినియోగం, 7న సింహ వాహనం, గణపతి పూజ, రుద్రాభిషేకం, కుంకుమార్చన, నిత్య హోమం, బలిదానం ,తీర్థ ప్రసాద వినియోగం, 8న పురుషాన్ మురుగ వాహనం గణపతి పూజ, రుద్రాభిషేకం, కుంకుమార్చన, నిత్య హోమం, బలిదానం, తీర్థ ప్రసాదం, 9న మయూర వాహనం 10న అక్షయ తదియ, నంది వాహనం, గణపతి పూజ, రుద్రాభిషేకం, కుంకుమార్చన, పుష్పలంకరణ, నిత్య హోమం, బలిదానం, తీర్థప్రసాదం, 11న గణపతి పూజ, రుద్రాభిషేకం, కుంకుమార్చన ,నిత్య హోమం, బలిదానం ఉదయం 10 గంటలకు ముత్యాల తలంబ్రాలతో వైద్యనాధేశ్వర స్వామికి కళ్యాణోత్సవాన్ని నిర్వహించనున్నారు. 12న ఆదివారం రథోత్సవం, 13న గణపతి పూజ , రుద్రాభిషేకం, కుంకుమార్చన, నిత్య హోమం అశ్వ వాహనం నిర్వహిస్తారు. 14న త్రిశూల, శ్రీ చక్ర స్నానంతో స్వామివారికి బ్రహ్మోత్సవాలు రాజేశ్వర వాహనంతో ముగియనున్నాయి.

పోటాపోటీగా ఎన్నికల ప్రచారం

కోడలిపై అనుమానంతో అత్త ఆత్మహత్య

ప్రజాశక్తి-కలకడ

కోడలిపై అనుమానంతో అత్త ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలో చోటుచేసుకుంది. స్థానిక పోలీసులు తెలిపిన సమాచారం మేరకు..మండలంలోని కదిరాయచెరువు పంచాయతీ బొంతల వారి పల్లికు చెందిన బత్తల మల్లికార్జున ఆదెల మ్మలకు ఇద్దరు కుమార్తెలు, ఒక కొడుకు ఉన్నా రని చెప్పారు. ముగ్గురికి వివాహాలు చేశారని చెప్పారు. కుమారుడు బత్తల గంగాధరకు అదే గ్రామానికి చెందిన రేపల్లి రమణయ్య రెండవ కుమార్తె దేవిని ఇచ్చి వివాహం చేశారని అన్నారు. కోడలు దేవికి తన భర్త మల్లి కార్జునతో వివాహేతర సంబంధం ఉందని ఆదె మ్మకు అనుమానం ఉండేదన్నారు. దీంతో కొడుకు గంగాధర, కోడలు దేవిలు అదే గ్రామం లో వేరే కాపురం ఉన్నట్టు తెలిపారు. ఏప్రిల్ 29న ఆదెమ్మ కుమారుడి ఇంటి వెళ్లి కొడుకు, కోడళ్లతో గొడవ పడడంతో కుమారుడు తల్లితో నచ్చచెప్పి ఇంటికి పంపించినట్లు తెలిపారు. అదే రోజు ఇంటిలో ఎవరు లేని సమయంలో ఇనుప పైపుకు ఉరివేసుకొని వేలాడుతూ ఉండటం గమనించిన గ్రామస్తులు ఇంటిలోని వారికి సమాచారం ఇవ్వడంతో కుటుంబ సభ్యులు 108 వాహనంలో వాయల్పాడుకు తరలించినట్లు తెలిపారు.అక్కడ నుంచి మెరుగైన చికిత్స కోసం మదనపల్లికు తరలించగా మరింత మెరుగైన చికిత్స కోసం తిరుపతికి రుయా వైద్యశాలకు తరలించారని పేర్కొన్నారు. అక్కడ చికిత్స పొందుతూ శని వారం రాత్రి మృతి చెందినట్లు తెలిపారు. మృతురాలి కుమారుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు హెడ్ కానిస్టేబుల్ కంబెల్ల రమేష్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

హజ్ యాత్రికులకు వ్యాక్సినేషన్ తప్పనిసరి

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

అన్నమయ్య జిల్లా నుంచి హజ్ యాత్రకు బయలుదేరుతున్న హజ్ యాత్రికులు వ్యాక్సినేషన్ తప్పనిసరి అని ఆదివారం డిఎం హెచ్ఒ డాక్టర్ కొండయ్య, జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ ఉషాశ్రీలు పేర్కొన్నారు. ఈ నెల 8న ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటలవరకు పట్టణంలోని ప్రభుత్వ ప్రాంతీయ వైద్య శాలలో 120 మంది హజ్ యాత్రికులు తప్పనిసరిగా వ్యాక్సినేషన్ వేసు కోవాలని సూచించారు. 9న మదనపల్లి పట్ట ణంలోని జిల్లా ప్రధాన వైద్యశాలలోని డిఇఐసి కేంద్రంలో 150 మంది హజ్ యాత్రకుల కోసం శిబిరాలు ఏర్పాటు చేశామని, హజ్ యత్రికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

వడదెబ్బపై అప్రమత్తంగా ఉండాలి

కలకడ : ఎండ తీవ్రతకు గురై వడదెబ్బ తగల కుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కల కడ ఎర్రకోటపల్లి వైద్యాధికారులు మల్లి కార్జున, ఎంవి.కిషోర్కుమార్రెడ్డి సూచించారు.ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ ప్రస్తుతం ఎండ తీవ్రత అధికంగా ఉన్నందువల్ల ప్రజలకు ఎండ తీవ్రతకు తట్టుకునేలా ఆహారం, పానీ యాలు తీసుకోవాలని సూచించారు. చిన్న పిల్లలు, వృద్ధులు బయట తిరకుండా చూసు కోవాలని సూచించారు. బయట వెళ్లే సమ యంలో టోపీ, చేతిరుమాల, గొడుగు వంటివి తీసుకువెళ్లాలని తెలిపారు.

టిడిపిలో 20 కుటుంబాలు చేరిక

రామాపురం : మండలములోని కల్వనాయిని చెరువు గ్రామంలోని గండ్లంగుండ్లకు చెందిన 20 కుటుంబాలు వైసిపిని వీడి మాజీ ఎమ్మెల్యే గడికోట ద్వారకనాథ్రెడ్డి సమక్షంలో టిడిపిలో చేరారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే గడికోట ద్వారకనాథ్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్క టిడిపి కార్యకర్త పార్టీ విజయం కోసం కృషి చేయాలని అన్నారు. పార్టీలో చేరిన వారిలో పూసపాటి రామసుబ్బయ్య, నాగేశ్వరరావు, వెంకటస్వామి, సురేంద్ర, రాజు, సుబ్బరావు, వెంకటేష్, సుబ్బయ్య, పూజలయ్య, వెంకట రమణ, రవీంద్ర, రమంజి ఉన్నారు.

ఇంటింటి ప్రచారంలో టిడిపి నాయకులు

మదనపల్లి అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి-నిమ్మనపల్లి

మదనపల్లి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఉమ్మడి షాజహాన్బాషా పేర్కొన్నారు. ఆదివారం రెడ్డివారిపల్లె పంచాయతీలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో టిడిపి కూటమి అభ్యర్థి షాజహాన్బాషా తనయుడు జునైద్ అక్బరి, రాజంపేట పార్లమెంటరీ టిడిపి అధికార ప్రతినిధి ఆర్జె. వెంక టేష్, మాల మహానాడు అధ్యక్షులు డాక్టర్ యమలా సుద ర్శన్లతో కలిసి ప్రచారంలో పాల్గొన్నారు. రాష్ట్ర భవిష్యత్తు కోసం కూటమి అభ్యర్థుల గెలుపు ఎంతో అవసరమని ప్రజలకు వివరించారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజలపై అరాచక పాలన చేశారని, అరాచక పాలనకు ముగింపు పలకాలని కోరారు. టిడిపి అధికారంలోకి రాగానే మదనపల్లెను జిల్లాగా ప్రకటిస్తామని వివరించారు. మదనపల్లె, నిమ్మనపల్లె డబుల్ రోడ్డు పనులను పూర్తి చేస్తామని తెలిపారు. టిడిపి కూటమి ప్రకటించిన మేనిఫెస్టో ప్రత్యేకంగా మహిళలకు, అన్ని వర్గాల ప్రజలకు ఆకర్షణీయంగా, ఉపయోగకరంగా ఉందని, టిడిపి కూటమి ప్రకటించిన మేనిఫెస్టోలోని ప్రతి పథకాన్ని అమలు చేస్తామని తెలిపారు. రాష్ట్ర భవిష్యత్తు కోసం చంద్రబాబుకు అండగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రమణ, టిడిపి నాయకులు శ్రీపతి, ప్రసాద్, కాసిం ఖాన్, వెంకటరమణారెడ్డి, జనసేన నాయకులు కల్యాణ్ సింగ్, ప్రదీప్ సింగ్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

ప్రసాద్బాబుకు స్వాగతం పలుకుతున్న గ్రామస్తులు

టిడిపి విస్తృత ప్రచారం

వీరబల్లి : రాష్ట్రంలో కూటమి అధికారంలోకి వస్తేనే అన్ని రంగాల్లో అభివృద్ధి సాధ్యమవుతుందని రాజంపేట టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి బాలసుబ్రమణ్యం తమ్ముడు టిడిపి రాష్ట్రకార్య నిర్వాహక కార్యదర్శి, టిటిడి పాలక మండల మాజీసభ్యులు, సుగువాసి ప్రసాద్బాబు పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని పెద్ది వీడు పంచాయతీ , పెద్దవీడు రెడ్డివారిపల్లి, పెద్ది వీడు దళితవాడ, కొత్తపల్లి, రూకవాండ్లపల్లి, గ్రంధి వాండ్లపల్లి, రాగిమనుదినేపల్లి, ఎలకచెట్లపల్లి, మంగళపల్లి, గ్రామాల్లో ప్రచార కార్యక్రమం చేపట్టారు. తొగుటపల్లిలో భారీ గజమాలను క్రేన్ సహాయంతో పూల వర్షం కురిపించారు. ఎక్కడ చూసినా ఆయనకి పూలదండతో స్వాగతం పలుకుతున్నారు. ఏకంగా జెసిపి తోనే పూలదండతో ఘనంగా ఆహ్వానిస్తున్నారు. ఇంటి ఇంటికి తిరిగి మేనిఫెస్టో పత్రాలు అందించి బాలసుబ్రమణ్యంను ఆదరించాలని కోరారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయితే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో మండల నాయకుడు తాటికుంట్ల శ్రీధర్రెడ్డి, తాటికుంట్ల సురేంద్రరెడ్డి, రవిశంకర్, రెడ్డప్ప రెడ్డి, చాంద్బాషా, ఆంజనేయులురెడ్డి, గుదే నాగార్జున, కల్లూరు రామ్మోహన్రెడ్డి, పెద్దివిటి రామ్మోహన్, చింతవతి రామయ్య, కల్లూరి ప్రతాప్రెడ్డి, రామాంజనేయులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వండాడి గ్రామంలో..

చిన్నమండెం : మండల పరిధిలోని వండాడి గ్రామ పంచాయతీ పరిధిలో టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి రాంప్రసాద్రెడ్డి కుటుంబ సభ్యులు ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. మోరగానిపల్లి, ఉప్పర పల్లి, వండాడి, కాలనీ, గుట్టకిందపల్లి, కాయలవాండ్ల పల్లి, తూర్పు పల్లి, కదిరివాండ్లపల్లి, గాండ్లపల్లి గ్రామాల్లో ఇంటింటికీ వెళ్ళి ప్రచారం చేశారు. కార్యక్రమంలో మండిపల్లి హరితమ్మ, సౌమ్యరెడ్డి, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఊపందుకున్న ప్రచారం..

కలికిరి: మండలంలో టిడిపి ప్రచారం ఊపందుకుంది. నల్లారి సోదరులు ఆనందరెడ్డి, లక్ష్మీకర్రెడ్డి చంద్రారెడ్డి ఆధ్వర్యంలో మేడుకుర్తి పంచాయతీ కూకటి గొల్లపల్లి, మజ్జిగ గొల్లపల్లి గ్రామాలలో జోరుగా ప్రచారం నిర్వహిస్తున్నారు. గుట్టపాలెం మాజీ సర్పంచ్ కంభం వెంకటరమణారెడ్డి ఆధ్వర్యంలో గ్రామంలోని టిడిపి నాయకులు కార్యకర్తలు గుట్టపాలెం కస్పు, సి బర్నేపల్లి, జి బర్నేపల్లి గ్రామాలలో ముమ్మర ప్రచారం చేశారు. ఈ సందర్భంగా పీలేరు నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే నల్లారి సోదరులు గెలిపించుకోవడం ఎంతో అవసరమని అన్నారు. కార్యక్రమంలో గుట్టపాలెం మాజీ సర్పంచ్ వెంకటరమణ, మాజీ ఎంపిటిసి యతేంద్ర, నాయకులు సైపుల్లా, వెంకటరమణ, నాగరాజు పాల్గొన్నారు.

తాగునీటి సమస్యకు పరిష్కారం

ప్రజాశక్తి-రామసముద్రం

వచ్చేఎన్నికలకు తనకు అవకాశం కల్పిస్తే నియోజకవర్గంలో తాగునీటి సమస్యను పరిష్కరిస్తానని మదన పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్లెల పవన్ కుమార్రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని మూగవాడి పంచాయతీలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు ఒక్క అవకాశం ఇస్తే సొంత నిధులతో నియోజవర్గానికి ఒక్క బోర్వేల్ వాహనం కొని ప్రజలకు అంకితం చేస్తానని పేర్కొన్నారు. పేద రైతులు వ్యవసాయ బోర్లు వేసుకోవ డానికి డీజిల్ ఖర్చులు మాత్రమే భరించికుంటే ఉచితంగా బోర్లు వేస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా బషీర్ను గెలిపించాలని ఓటర్లను అభ్య ర్థించారు. కార్య క్రమంలో సిపిఐ నియో జకవర్గ కార్యదర్శి కె మురళి, కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీనాథ్రెడ్డి పాల్గొన్నారు.

ప్రత్యేక హోదా కాంగ్రెస్తోనే సాధ్యం

ప్రజాశక్తి-గాలివీడు

రాష్ట్రానికి ప్రత్యేక హోదా కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమని రాయచోటి అసెం బ్లీ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అల్లాబకాష్ పేర్కొ న్నారు. మండలంలోని తూ ముకుంటలో రాజంపేట ఎంపీ అభ్యర్థి బాసిద్తో కలిసి ఎన్నికల ప్రచారం నిర వ్హించారు. ఇంటింటికి వెళ్లి కాంగ్రెస్ పార్టీని గెలిపిం చాలని కోరారు. అల్లా బకాష్ స్వగ్రామం తూముకుంటలో గ్రామస్తులు ఆయ నను ఘనంగా సన్మానించారు. పిసిసి అధ్యక్షురాలు షర్మిల నాయకత్వంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని అన్నారు. కార్యక్రమంలో జాఫర్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైసిపిని ఆదరించండి

తంబళ్లపల్లి : భావితరాల భవిష్యత్తు కోసం వైసిపిని మరో మారు గెలిపించాలని ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి సతీమణి పెద్దిరెడ్డి కవితమ్మ పేర్కొన్నారు. మండలంలోని ఎద్దులవారిపల్లి పంచాయతీ ఎక్కువగాలిగుట్టపల్లిలో రేణుమాకులపల్లి పంచా యతీ పలి కుంటపల్లెల్లో సర్పంచ్లు రెడ్డి నారాయణ, ఎంపిటిసి మహేష్, సర్పంచ్లు మహమ్మద్అలీ, రెడ్డినారాయణ, ఎంఎ పిటిసిలు మహేష్, రవిశంకర్ రెడ్డి(చిన్నబాబు) ల ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఎంపీ అభ్యర్థిగా మిథున్రెడ్డిని, ఎమ్మెల్యే అభ్యర్థి ద్వారకనాథ్రెడ్డిలను గెలిపించాలని అభ్యర్థిం చారు. కార్యక్రమంలో సర్పంచ్ కె.జ్యోతి, రెడ్డప్పరెడ్డి పాల్గొన్నారు.

జగన్తోనే రాష్ట్రాభివృద్ధి : ఎంపీ

పుల్లంపేట : సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా రాజంపేట పార్లమెంటు అభ్యర్థి వెంకట మిథున్రెడ్డి, రైల్వే కోడూరు ఎమ్మెల్యే అభ్యర్థి కొరముట్ల శ్రీనివాసులు కలసి మండల పరిధిలోని మంగపేట గ్రామపంచాయతీలో రోడ్షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థిగా తనను, ఎమ్మెల్యే అభ్యర్థిగా కొరుముట్ల శ్రీనివాసులను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు సాయికిషోర్రెడ్డి, గుత్తిరెడ్డి హరినాథ్రెడ్డి,తల్లెం భరత్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

FORMAT C-1

(for candidate to publish in Newspaper, TV)

Declaration about Criminal Cases

(As per the judgment Dt 25.09.2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536/ 2011(Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and Address of candidate : **ADI NARAYANA REDDY CHADIPIRALA** S/o C.SUBBARAMI REDDY, age 66 years, Door No. 2/61-2B, Devagudi Village, Jammalamadugu Mandal, YSR Kadapa District, A.P.

Name of the political party : **BHARATIYA JANATA PARTY**

Name of the Election : **Legislative Assembly Andrapradesh - 2024**

Name of Constituency : **131 - JAMMALAMADUGU ASSEMBLY CONSTITUENCY**

I, **ADI NARAYANA REDDY CHADIPIRALA**, a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending criminal cases

A	Name of Court	JFCM, Jammalamadugu	JFCM, Mydukur	JFCM, Jammalamadugu	JFCM, Tullur
B	Case No& dated	Cr.N0.130/2020	Cr.No. 239/ 2020	Cr.No. 92/ 2021	Cr.N0.65/ 2023
C	Status of case(s)	Pending trail	Pending trail	Pending trail	Pending trail
D	Section(s) of Acts concerned	143,144,147, 148,323 , 324,307 r/w 149 & 188 IPC	U/s 188 r/w 34 IPC	U/s 342, 506 r/w 34 IPC	294,504, 505(2), 506 IPC
E	Brief description of offence(s)	Alleged in participation of unlawful assembly, hurt, attempt murder with others & in disobedience to orders of public servants	Alleged in participation of Disobedience to duly promulgated public servant	Alleged in participation of wrongfully confinement of a person	Alleged in participa- tion of annoyance of others obscene act in public place by making words

(B) Details about cases of conviction for criminal offences

S.No.	Name of the Court and date(s) of order(s)	Description of offence & punishment imposed	Maximum punishment imposed
	NIL	NIL	NIL

ADI NARAYANA REDDY CHADIPIRALA

72 ఏళ్లు....9 మంది ఎమ్మెల్యేలు

7 సార్లు కాంగ్రెస్, 2 సార్లు టిడిపి, 2 సార్లు స్వతంత్ర, 3 సార్లు వైసిపి, జనతా, స్వతంత్ర, కెఎంపిపి అభ్యర్థుల గెలుపు

రాయచోటి నియోజకవర్గంలో 17 సార్లు ఎన్నికలు....9 మంది ఎమ్మెల్యేలు

ప్రజాశక్తి - కడప డెస్క్

ప్రస్తుతం రాయచోటి నియోజకవర్గంలో ఆరు మండలాలున్నాయి. రాయచోటి, లక్కిరెడ్డిపల్లె, రామాపురం, గాలివీడు, చిన్నమండెం, సంబేపల్లె మండలాలు. 18వ శాసనసభ ఎన్నికలకు రంగం సిద్ధమైంది. ఆంధ్రరాష్ట్రం ఏర్పడిన తర్వాత 1952లో జరిగిన ఎన్నికల్లో వై.ఆదినారాయణరెడ్డి (కెఎంపిపి), సమీప పత్యర్థి విఆర్ నాయుడు(సోషలిస్టు)పై గెలుపొందారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు 17సార్లు ఎన్నికలు జరగగా, కాంగ్రెస్, కాంగ్రెస్ఐలు పార్టీ 8 సార్లు, టిడిపి రెండుసార్లు, వైసిపి మూడు సార్లు, స్వాతంత్ర, జనతాలు, కెఎంపిపిలు, ఇండిపెండింట్ ఒక్కొక్కసారి గెలుపొందాయి. ఒకసారి ఇండిపెండింట్ కూడా గెలిచారు. స్వాతంత్రయోధుడు వై.ఆదినారాయణరెడ్డి రెండుసార్లు, మండిపల్లి కుటుంబం నుంచి నాగిరెడ్డి రెండుసార్లు, మండిపల్లి నారాయణరెడ్డి రెండుసార్లు గెలుపొందారు. సుగవాసి పాలకొండ్రాయుడు నాలుగుసార్లు ఎమ్మెల్యేగా, ఒకసారి ఎంపీగా గెలుపొందారు. మైనార్టీల నుంచి హబీబుల్లా 1972లో కాంగ్రెస్ అభ్యర్థిగా గెలుపొందారు. 2024లో టిడిపి, వైసిపి, కాంగ్రెస్ పార్టీలకు చెందిన అభ్యర్థులు రాయచోటి 18వ శాసనసభ ఎన్నికల బరిలో ఉన్నారు.

రాయచోటి ఓటింగ్ సరళి

సంవత్సరం	నియోజకవర్గం	విజేత అభ్యర్థుల పేరు	పార్టీ	ద్వితీయ విజేత	పార్టీ
1952	రాయచోటి	వై.ఆదినారాయణరెడ్డి	కెఎంపిపి	వి.ఆర్. నాయుడు	సోషలిస్టు
1955	రాయచోటి	వై. ఆదినారాయణరెడ్డి	ఐఎన్‌సి	ఆర్. నారాయణరెడ	కాంగ్రెస్
1962	రాయచోటి	రాచమల్లా నారాయణరెడ్డి	ఎస్‌డబ్ల్యూఎ	వై.ఆదిరాయణరెడ్డి	ఐఎన్‌సి
1967	రాయచోటి	ఎం.క్రిష్ణారెడ్డి	కాంగ్రెస్	కొండ్రెడ్డి గొర్లా	ఇండియ
1972	రాయచోటి	ఎం.హబీబుల్లా	కాంగ్రెస్	నాగిరెడ్డి	ఇండియ
1978	రాయచోటి	ఎస్. పాలకొండ్రాయుడు	జనతా	హబీబుల్లా	ఐఎన్‌సి
1983	రాయచోటి	ఎస్.పాలకొండ్రాయుడు	ఇండిపెండింట్	షవరున్నీసా	ఐఎన్‌సి
1985	రాయచోటి	ఎం.నాగిరెడ్డి	కాంగ్రెస్	షేక్. దాదాసాహెబ్	టిడిపి
1989	రాయచోటి	ఎం.నాగిరెడ్డి	కాంగ్రెస్	పాలకొండ్రాయుడు	టిడిపి
1992	రాయచోటి	ఎం.నారాయణరెడ్డి	కాంగ్రెస్	పాలకొండ్రాయుడు	టిడిపి
1994	రాయచోటి	నారాయణరెడ్డి	కాంగ్రెస్	పాలకొండ్రాయుడు	టిడిపి
1999	రాయచోటి	పాలకొండ్రాయుడు	టిడిపి	నారాయణరెడ్డి	కాంగ్రెస్
2004	రాయచోటి	పాలకొండ్రాయుడు	టిడిపి	శ్రీలత	కాంగ్రెస్
2009	రాయచోటి	శ్రీకాంత్‌రెడ్డి	కాంగ్రెస్	పాలకొండ్రాయుడు	టిడిపి
2012	రాయచోటి	శ్రీకాంత్‌రెడ్డి	వైసిపి	బాలసుబ్రమణ్యం	టిడిపి
2014	రాయచోటి	శ్రీకాంత్‌రెడ్డి	వైసిపి	రమేష్‌కుమార్‌రెడ్డి	టిడిపి
2019	రాయచోటి	శ్రీకాంత్‌రెడ్డి	వైసిపి	రమేష్‌కుమార్‌రెడ్డి	టిడిపి

విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న శ్రీకాంత్‌రెడ్డి

ప్రభుత్వ మేలును ఇంటింటా వివరించాలి :'గడికోట'

ప్రజాశక్తి-రాయచోటి

వైసిపి ప్రభుత్వంలో జరిగిన మేలును ఇంటింటా వివరించాలని వైసిపి నాయకులు, కార్యకర్తలకు ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి సూచించారు. ఆదివారం సంబేపల్లె మండలంలోని చెంచురెడ్డిగారిపల్లెలోని సతీష్‌రెడ్డి నివాసంలో వైసిపి నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. డిసిఎంఎస్ మాజీ చైర్మన్ ఆవుల విష్ణువర్ధన్‌రెడ్డి, మాజీ జడ్‌పిటిసి గొర్ల ఉపేంద్రారెడ్డి, మండల కన్వీనర్ ఉదయ్‌కుమార్‌రెడ్డి, మాజీ ఎంపిపి బరుగు రెడ్డెన్న, గొర్ల రమేష్‌రెడ్డి, డిసిసిబి డైరెక్టర్ సేర్ వెంకట్రామిరెడ్డి, ఆవుల మల్లికార్జునరెడ్డిలతో కలసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీకాంత్‌రెడ్డి విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ ప్రజలకు మరింత మెరుగైన పాలన, సంక్షేమ ఫలాలు అందాలంటే మరోమారు వైసిపి ప్రభుత్వం అధికారంలోకి రావాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా జగన్ గాలివీస్తోందని, గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేర్చిన ఘనత వైసిపి ప్రభుత్వానిదేనని అన్నారు. కార్యక్రమంలో వివి ప్రతాప్‌రెడ్డి, మండల వ్యవసాయ సలహా సంఘ అధ్యక్షుడు వాసుదేవ రెడ్డి, సర్పంచ్‌లు మోహన్, అంచల రామచంద్ర అమరనాదరెడ్డి, వెంకటరమణ నాయక్, దండు నాగభూషన్‌రెడ్డి, ఎంపిటిసిలు శ్రీధర్ రెడ్డి, మానవతా బ్రహ్మానందరెడ్డి, జిల్లా కార్యదర్శి మల్లికార్జున రెడ్డి, గొర్ల అనిరుధ్ రెడ్డి, లక్ష్మీకర్ రెడ్డి, శివారెడ్డి, వాయల్పాటి ఆనంద కుమార్ రెడ్డి, మాజీ ఎంపిటిసి శివయ్య, మాజీ డిసిఎం ఎంఎస్ డైరెక్టర్ బుల్లి వెంకటరమణ, రౌతుకుంట హరీష్ రెడ్డి పాల్గొన్నారు.

ఇండియా వేదికను గెలిపిద్దాం

ప్రజాశక్తి-కమలాపురం

కమలాపురం నగరంలో ఎఐఎస్ఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి దినేష్ శ్రీ రంగరాజ్ ఆదివారం ఇండియా వేదిక సిపిఐ ఎమ్మెల్యే అభ్యర్థి గాలి చంద్ర గెలుపుకోసం ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో రాజ్యాంగ లౌకిక వ్యవస్థకు భంగం కలిగే విధంగా బిజెపి ప్రభుత్వం 2014 నుంచి ఇప్పటివరకు తన నియంతృత్వ ధోరణితో చట్టాలు చేసిందని పేర్కొన్నారు. అందులో రైతాంగ, కార్మిక, విద్యా వ్యతిరేకమైన నిర్ణయాలు చేస్తూ బాహాటకంగా ప్రజల హక్కులను పాతేసిందని పేర్కొన్నారు. దీనివల్ల ప్రజాస్వామ్య హక్కులు ప్రమాదంలో పడ్డాయని అన్నారు.బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించాలని ప్రజాస్వామ్య హక్కులు కాపాడుకోవాలంటే గాలి చంద్ర కంకి కొడవలికి గుర్తుకు, వైఎస్. షర్మిల ఎంపీ స్థానానికి హస్తం గుర్తు ఓటు వేయాలని అభ్యర్థించారు. సామాన్యుడు గొంతును అటు పార్లమెంటులో ఇటు అసెంబ్లీలో వినిపించాలని అన్నారు. ఐదు సంవత్సరాల్లో వైసిపి ప్రభుత్వం రైతు, కార్మిక , యువత, విద్యార్థి వ్యతిరేక విధానాలతో పాలించిందన్నారు. రాష్ట్ర 10సంవత్సరాలు వెనక్కు వెళ్లిందని, సాగు నీటి ప్రాజెక్టులు, నూతన పరిశ్రమలు , విద్యా సంస్థలు ఏర్పాటులో ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేసిందన్నారు. కార్యక్రమంలో ఎఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి జి వలరాజు సహాయ కార్యదర్శి శివ ఎఐఎస్ఎఫ్ నాయకులు తేజ అకిరా నంద్ డిహెచ్‌పిఎస్ నాయకులు ఇమ్మానియేల్, సిపిఐ నాయకులు పాల్గొన్నారు.

ప్రచారం నిర్వహిస్తున్న కమలాపురం సిపిఐ అభ్యర్థి చంద్ర

రసవత్తరం రైల్వేకోడూరు రాజకీయం

పట్టు కోసం వైసిపి...పూర్వ వైభవం కోసం కూటమి

రైల్వేకోడూరు నియోజకవర్గంలో రాబోయే సార్వత్రిక ఎన్నికలలో పట్టు నిలుపుకునేందుకు వైసిపి, పూర్వ వైభవం కోసం కూటమి పార్టీలు ముమ్మర కసరత్తు చేస్తున్నాయి. రైల్వేకోడూరు నియోజకవర్గంలో 1962,1967 సంవత్సరంలో జరిగిన ఎన్నికలలో ఎన్.పెంచలయ్య స్వతంత్ర పార్టీ అభ్యర్థిగా విజయం సాధించారు. 1972 సంవత్సరంలో భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ తరపున గుంటి శ్రీరాములు విజయం సాధించారు. 1978 సంవత్సరంలో జనతా పార్టీ అభ్యర్థిగా నిడిగంటి వెంకటసుబ్బయ్య గెలుపొందారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం అనంతరం జరిగిన 1983 ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేగా శెట్టిపల్లి శ్రీనివాసులు, 1985, 1989 సంవత్సరంలో తూమాటి పెంచలయ్య టిడిపి ఎమ్మెల్యేగా రెండుసార్లు గెలుపొందారు. 1994లో జరిగిన ఎన్నికలలో వడ్డె చెన్నయ్య, 1999లో సోమినేని సరస్వతి వరకు వరుస విజయాలతో కింగ్ మేకర్ కట్టా నారాయణయ్య నాయుడు టిడిపి కంచుకోటగా నిలబెట్టారు. అనంతరం 2004 సంవత్సరంలో భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ తరపున డాక్టర్ గుంటి వెంకటేశ్వర ప్రసాద్ విజయంతో టిడిపికి బ్రేక్ పడింది. 2009 ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా కొరముట్ల శ్రీనివాసులు మొదటిసారి విజయం సాధించారు. అనంతరం అప్పటి ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్.రాజశేఖర్‌రెడ్డి ఆకస్మిక మృతితో ఆయన కుమారుడు వైఎస్.జగన్మోహన్‌రెడ్డి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నిస్తాపించారు. కాంగ్రెస్ పార్టీలోని ఎమ్మెల్యేలు జగన్‌కు మద్దతు తెలిపి రాజీనామాలు చేశారు. అనంతరం 2012లో జరిగిన ఉప ఎన్నికలలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా కొరముట్ల శ్రీనివాసులు ఘన విజయం సాధించారు. రాష్ట్ర విభజన అనంతరం 2014లో మొదటిసారి జరిగిన ఎన్నికలలో రాష్ట్రంలో టిడిపి అధికారంలోకి వచ్చినప్పటికీ రైల్వేకోడూరులో కొరముట్ల శ్రీనివాసులు విజయం సాధించారు. 2019 ఎన్నికలలోనూ కొరముట్ల విజయం సాధించారు. ప్రస్తుత సార్వత్రిక ఎన్నికలలోనూ కొరముట్ల విజయం సాధించి పెట్టు నిలుపుకోవాలని ముమ్మరంగా పావులు కదుపుతున్నారు. తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జిగా ముక్కా రూపానందరెడ్డి నియమితులయ్యారు. కూటమిలో భాగంగా రైల్వేకోడూరు అసెంబ్లీ సీటు జనసేనకు కేటాయించడంతో ముక్కా రూపానందరెడ్డి అనుచరుడుగా ఉన్న ముక్కవారిపల్లె సర్పంచ్ అరవ శ్రీధర్‌కు జనసేన కండువా కప్పి జనసేన టికెట్ ఇప్పించి ఎన్నికల బరిలోకి దింపారు. కూటమి అభ్యర్థిని గెలిపించుకొని తిరిగి పూర్వ వైభవం సాధించాలని కూటమి ముమ్మరంగా కసరత్తు చేస్తోంది. 2004, 2009 సంవత్సరంలో వరుస విజయాలు సాధించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర విభజన అనంతరం రాష్ట్రంలో పూర్తిగా తుడిచిపెట్టుకుపోయింది. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా గోశాల దేవి ఎన్నికల బరిలో ఉన్నారు. 2019 ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. ఇరు పార్టీలలో పార్టీ కోసం ఏళ్ల తరబడి జెండాలు మోసిన వారిని పక్కన పెట్టి కొత్తగా వచ్చిన వారికి కండువాలు కప్పి వారికి పెద్దపీట వేస్తున్నారని ఆయా పార్టీల సీనియర్ నాయకులు తీవ్ర అసంతృప్తికరంగా ఉన్నారు. కొంతమంది ముఖ్య నేతలు సైతం పార్టీలు మారే యోచనలో ఉన్నారు.

- ప్రజాశక్తి - రైల్వేకోడూరు

అసెంబ్లీ పుట్టుపూర్వోత్తరాలు

సంవత్సరం	గెలిచిన అభ్యర్థి	పార్టీ
1962	ఎన్.పెంచలయ్య	ఇండిపెండెంట్
1967	ఎన్.పెంచలయ్య	ఇండిపెండెంట్
1968	జి.శ్రీరాములు (ఉ.ఎ.)	కాంగ్రెస్
1972	గుంటి శ్రీరాములు	కాంగ్రెస్
1978	ఎన్.వెంకట సుబ్బయ్య	జనతా
1983	శెట్టిపల్లి శ్రీనివాసులు	టిడిపి
1985	తూమాటి పెంచలయ్య	టిడిపి
1989	తూమాటి పెంచలయ్య	టిడిపి
1994	వడ్డె చెన్నయ్య	టిడిపి
1999	సోమిశెట్టి సరస్వతి	టిడిపి
2004	జి.వెంటేశ్వరప్రసాద్	కాంగ్రెస్
2009	కొరముట్ల శ్రీనివాసులు	కాంగ్రెస్
2012	కొరముట్ల శ్రీనివాసులు (ఉ.ఎ)	వైసిపి
2014	కొరముట్ల శ్రీనివాసులు	వైసిపి
2019	కొరముట్ల శ్రీనివాసులు	వైసిపి

69 ఏళ్లుగా

ఒకే సామాజిక వర్గానికి పట్టం

ప్రజాశక్తి - చాపాడు

1955లో మైదుకూరు నియోజక వర్గం ప్రారంభమై 69 సంవత్సరాలు అయింది. అప్పట్టినుండి ఇప్పటి వరకు ఒకే సామాజిక వర్గానికి చెందిన అభ్యర్థులకు ప్రజలు పట్టం కడుతున్నారు. ఇప్పటికి 14 సార్లు ఎన్నికలు జరుగగా 14 దఫాలు రెడ్డి సామాజిక వర్గానికి చెందినవారు ఎమ్మెల్యేగా ఎన్నికైనారు. సమీప ప్రత్యర్థులు కూడా ఆసామాజిక వర్గానికి చెందన వారు మాత్రమే నిలబడటం విశేషం. నియోజకవర్గ ప్రారంభంలో మాత్రమే వి.చిదానందం సమీప ప్రత్యర్థిగా నిలిచారు. 2014, 2019లో బిసి సామాజిక వర్గానికి చెందిన పుట్టా సుధాకర్‌యాదవ్ గట్టి పోటీని ఇచ్చినప్పటికీ ఓటమి పొందారు. ప్రస్తుత ఎన్నికలలో టిడిపి అభ్యర్థిగా తిరిగి బరిలో ఉన్నారు. ప్రధాన పార్టీలు కూడా తమ అభ్యర్థులను రెడ్డి సామాజిక వర్గాన్ని మాత్రమే నిలిపేవారు. అందుకే ఏపార్టీ నుంచి అభ్యర్థి విజయం సాధించినా ఫలితంలేక సామాజిక వర్గానికి చెందిన వారే నిలిచేవారు. గతంలో గెలిచిన అభ్యర్థులను పరిశీలిస్తే 1955లో బి.రామారెడ్డి, 1962లో పి.ఎన్.రెడ్డి, 1967, 1972లో ఎస్‌పి నాగిరెడ్డి 1978, 1983 డిఎల్.రవీంద్రారెడ్డి, 1985లో ఎస్.రఘురామిరెడ్డి, 1989, 1994లో డిఎల్.రవీంద్రారెడ్డి, 1999 ఎస్.రఘురామిరెడ్డి, 2004, 2009లో డిఎల్.రవీంద్రారెడ్డి, 2014, 2019లో ఎస్.రఘురామిరెడ్డి ఎన్నికైనారు. నియోజకవర్గంలో కావుల తరువాత అధికంగా ఉండేది బీసిలు మాత్రమే. అధికార పార్టీ సహకారంతో అయిదేళుగా తాను చేసిన అభివృద్ధి పనుల ద్వారా విజయం సాధిస్తామని టిడిపి అభ్యర్థి పుట్టా సుధాకర్ యాదవ్ ధీమా వ్యక్తం చేస్తున్నారు. పుట్టా విజయం సాధించగలిగితే 69 ఏళ్ళ రికార్డును చెరిపేసిన వారు అవుతారు. వైసిపి మాత్రం ఈ ఎన్నికలలో రెడ్డిసామాజిక వర్గానికి చెందిన అభ్యర్థి, రాజకీయ అనుభవం ఉన్న రఘురామిరెడ్డిని పోటిలో నిలిపింది. ప్రజలు 69 ఏళ్ళ రికార్డు కొనసాగు తుందా, లేదా మారుతుందా అని ప్రజలు ఎదురు చూస్తున్నారు.

ఓటరన్నా.. ఈ నిబంధనలు

పాటించాల్సిందేనన్నా..!

ప్రజాస్వామ్యంలో ఎంతో విలువైంది ఓటు హక్కు. అలాంటి హక్కును వినియోగించుకుని ఓటరు ప్రజాస్వామ్య ప్రభుత్వాలను ఎన్నుకునేందుకు అవకాశం ఉంటుంది. రాష్ట్ర ఎన్నికల సంఘం సార్వత్రిక ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగిం చుకునేందుకు నిబంధనలను సూచించింది. ప్రతి ఓటరన్నా తప్పనిసరిగా ఈ నిబంధనలను పాటించాల్సిందే.

నిబంధనలు ఇవే...

ఓటర్లు ఒకరికి బదులుగా మరొకరు ఓటు వేయడానికి నివారించేందుకు చట్టంలోని 62 విభాగం ఉంది. అసలు ఓటు హక్కును మరింత పటిష్టం చేసేందుకు పోలింగ్ సమయంలో తమ గుర్తింపును రుజువు చేసేందుకు వీలుగా ఓటరు ఫొటో గుర్తింపు కార్డును ఉంచుకోవాలి. 1969 ఓటర్ల నమోదు నియమావళిని 28వ నియమ నిబంధనల కింద ఓటర్లకు ఫొటో గుర్తింపు కార్డును సరఫరా చేస్తే పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికల అధికారులకు చూపాలి. దీనిని చూసేందుకు విఫలమైతే లేదా నిరాకరిస్తే ఓటు వేసేందుకు నిరాకరించవచ్చని 1961 ఎన్నికలు ప్రవర్తన నియమావళిలోని 49 పిచి (3) 49 (2) (బి) నిబంధనలు పేర్కొంటున్నాయి.

ఓటర్ల జాబితాలో పేరు ఉంటే ఓటు వేసేందుకు హక్కు ఉన్నప్పటికీ గుర్తింపునకు రుజువుగా రాష్ట్ర వ్యయంతో ఎన్నికల సంఘం సమకూర్చే ఓటరు ఫొటో గుర్తింపు కార్డు వినియోగంపై ఆ హక్కు ఆధారపడి ఉంటుంది. నిర్దిష్ట కాలవ్యవధి ప్రకారం ఓటర్లలందరికీ ఫొటో గుర్తింపు కార్డును జారీ చేయాలని ఈ ఉత్తర్వు ఆదేశిస్తుంది. దేశంలో 99 శాతం మందికి ఓటర్లు ఫొటో గుర్తింపు కార్డులు జారీ చేశారు. 2024 లోక్‌సభకు జరగబోయే సాధారణ ఎన్నికల్లో, ఉప ఎన్నికల్లో రాష్ట్ర శాసనసభ ఎన్నికల్లో ఓటు వేసేందుకు ఓటరు ఫొటో గుర్తింపు కార్డు చూపాలి. లేకపోతే పాస్ పోర్ట్, డ్రైవింగ్ లైసెన్స్, ఆధార్ కార్డ్, పబ్లిక్ లిమిటెడ్ కంపెనీలు ఉద్యోగాలకు సర్వీస్ గుర్తింపు కార్డులు, బ్యాంకు, పోస్టాఫీసులు జారీ చేసిన ఫొటో గల పాస్ పుస్తకాలు, పాన్‌కార్డు ఎస్‌పిఆర్ కింద ఆర్‌బిఐ జారీచేసిన స్మార్ట్ కార్డ్, ఉపాధి జాబ్ కార్డు చూపాలి.

అలాగే కార్మిక మంత్రిత్వశాఖ పథకం కింద జారీ చేసిన ఆరోగ్య బీమా స్మార్ట్ కార్డ్ ఫొటో ఉన్న పత్రం, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు జారీ చేసిన అధికారిక గుర్తింపు కార్డులు చూపాలి. ఆధార్ కార్డు ఓటర్ గుర్తింపు కార్డుకు సంబంధించి ఓటరు గుర్తింపు కార్డు ద్వారా ఓటరుగుర్తింపు రుజువు చేయాలి. ఓటరు ఫొటో గుర్తింపు కార్డులో క్లరికల్ తప్పులు అక్షర దోషాలు తదితరాలను పట్టించుకోరాదు.

శాసనసభ నియోజకవర్గ ఓటరు నమోదు అధికారి జారీచేసిన ఓటరు గుర్తింపు కార్డు, ఓటరు గుర్తింపు కోసం ఆ కార్డును అనుమతించాలి. ఓటు వేసేందుకు ఓటరు వచ్చిన పోలింగ్ కేంద్రానికి సంబంధించిన ఓటర్ల జాబితాలో ఖచ్చితంగా ఆ ఓటరు పేరు ఉండాలి. ఫొటో పోలికల్లో తేడా ఉండడం వంటి వాటివల్ల ఓటర్ గుర్తింపును చేయడం రుజువు చేయడం సాధ్యం కానప్పుడు ప్రత్యామ్నాయ ఫొటో పత్రాల్లో ఏదో ఒకటి ఓటరు చూపాలి. 1950 ప్రజా ప్రాతినిధ్య చట్టంలోని 20వ విభాగం కింద ఎన్నికల జాబితాలో రిజిష్టర్ అయిన విదేశాల్లో నివసిస్తున్న ఓటర్ల వారి ఒరిజినల్ పాస్‌పోర్ట్ ఆధారంగా మాత్రమే పోలింగ్ కేంద్రాల్లో గుర్తింపును రుజువు చేసుకోవాలి.

నేడు, రేపు సర్వీస్ ఓటర్లకు పోస్టల్ బ్యాలెట్

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.విజయ్ రామరాజు

ప్రజాశక్తి- కడప అర్జన్

పోలీస్ పర్సనల్స్, ఎసెన్సియల్ సర్వీస్ ఓటర్లకు పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ సదుపాయంతో పాటు 6,7వ తేదీల్లో హోమ్ ఓటింగ్ ప్రక్రియను కుడా చేపట్టడం జరుగుతుందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.విజయ్ రామరాజు రాజకీయ పార్టీల ప్రతినిధులకు తెలిపారు. ఆదివారం కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలులో సాధారణ ఎన్నికల దృష్ట్యా ఎన్నికల ప్రవర్తనా నియమావళిపై డిఆర్ఒ గంగాధర్ గౌడ్‌తో కలిసి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల విధుల్లో పాల్గొనే వారికోసం పోస్టల్ బ్యాలెట్ సదుపాయాన్ని కల్పించామని పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాల్లో పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్లను ఏర్పాటు చేశామని తెలిపారు. ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల లోపు పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా ఏర్పాట్లు చేశామన్నారు. పోస్టల్ బ్యాలెట్ సదుపాయాన్ని వినియోగించుకునే ఓటర్లు ఈ నెల 13న పోలింగ్ రోజున ఓటు వేయడానికి అనర్హులన్నారు. 6న పోలీసు పర్సనల్స్, అత్యవసర సేవలందించేవారు, ఇతర ప్రత్యేక విభాగాల్లో ఎన్నికల విధులు నిర్వర్తించే వారికి ఆయా నియోజకవర్గ ఆర్వో ఫెసిలిటేషన్ సెంటర్లలో పోస్టల్ బ్యాలెట్ అవకాశాన్ని కల్పించామని చెప్పారు. మరోవైపు 6,7వ తేదీల్లో హోమ్ ఓటింగ్ ప్రక్రియను కుడా చేపట్టామని పేర్కొన్నారు. బుధవారం ఉదయం 10.30 లకు నిర్వహించే పొలిటికల్ ప్రతినిధుల సమావేశానికి ఎస్‌పి సిద్దార్థ్ కౌశల్ హాజరవుతున్నారని తెలిపారు. ఏవైనా సమస్యలు ఉంటే తెలియజేయవచ్చన్నారు. శుక్రవారం ఉదయం 10.30 లకు, శనివారం సాయంత్రం 4.00 గంటలకు పొలిటికల్ ప్రతినిధుల సమావేశం నిర్వహిస్తామన్నారు. ఎంసిసి అమలులో భాగంగా, ఫ్లయింగ్ స్క్వాడ్, వీడియో వ్యూయింగ్ టీం, ఎక్సైండేచర్డెచర్ మానిటరింగ్ తదితర టీములు జిల్లా వ్యాప్తంగా పర్యవేక్షిస్తున్నాయన్నారు. అలాగే షాడో అబ్జర్వేషన్ కూడా 24/7 నిరంతర నిఘా ఉంటుందని చెప్పారు. సీజర్ మేనేజ్మెంట్ సిస్టమ్ అంతా పారదర్శకంగా ఉంటుందని పేర్కొన్నారు. జిల్లాలోని మొత్తం 2035 పోలింగ్ స్టేషన్ల వద్ద పోలీసులతో పాటు ఎన్‌సిసి., స్కౌట్ గైడ్‌ల సేవలను వినియోగించుకుంటామని తెలిపారు. గుర్తించిన క్రిటికల్, వల్నరబుల్ పోలింగ్ స్టేషన్లలో ప్రత్యేక ఫోర్స్ భద్రతతో పాటు, వెబ్ క్యాస్టింగ్ ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఓటింగ్ రోజుకు 48 గంటల ముందు నుంచి సైలెన్స్ పీరియడ్ ప్రారంభం అవుతుందన్నారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో సచివాలయ వలంటీర్ల సేవలను ఎక్కడ వినియోగించడం లేదన్నారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 16,39,066 మంది ఓటర్లు ఉండగా మొత్తం 1963 పోలింగ్ స్టేషన్ల పరిధిలో ఇప్పటికీ 11,01,602 (67.2 %) మంది ఓటర్లకు ఓటరు స్లిప్పులను పంపిణీ చేశామని తెలిపారు. సుమారు 3.61 లక్షల మందికి ఓటరు గైడ్స్ కుడా పంపిణీ చేశామన్నారు. మొత్తం ఎన్నికల సంసిద్ధతకు సంబందించిన అన్ని పనులను ఈ నెల 10వ తేదీ నాటికి పరిసమాప్తం చేస్తామని చెప్పారు. జిల్లాలో ఎక్కడైనా అధికారులు కానీ, పార్టీల ప్రతినిధులు కానీ ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తున్నట్లు మీ దృష్టికి వస్తే సి.విజిల్ యాప్ ద్వారా, లేదా కమాండ్ కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నంబర్ 1950 లేదా కాల్ చేసి తెలిపితే వెంటనే చర్యలు తీసుకుంటామని చెప్పారు. యంసిసి, ఫ్లయింగ్ స్క్వాడ్, వీడియో వీవింగ్ టీం, తదితర టీముల సభ్యులందరూ ఎన్నికలలో నిష్పక్షపాతంగా విధులు నిర్వహించేలా సూచనలిస్తున్నామన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కేంద్ర ఎన్నికల సంఘం నియమ నిబంధనల ప్రకారం ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరగడానికి రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలన్నారు. కార్యక్రమంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో పాటు సంబంధిత ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.

చంద్రబాబుతోనే సంక్షేమం

ప్రజాశక్తి - కడప అర్జన్ : టిడిపి అధినేత చంద్రబాబు నాయుడుతోనే సంక్షేమం సాధ్యమవుతుందని ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.ఎస్.అమీర్ బాబు అన్నారు. ఆదివారం కడప నగరంలోని 26 వ డివిజన్లో ఉన్న చర్చిలో కడప పార్లమెంట్ అభ్యర్థి భూపేష్ రెడ్డి, కడప అసెంబ్లీ అభ్యర్థి మాధవిని గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. నారా చంద్రబాబు నాయుడు మళ్లీ రాష్ట్ర ముఖ్యమంత్రి కావాలని ప్రత్యేకమైన ప్రార్థనలు నిర్వహించామని పేర్కొన్నారు. అనంతరం ఇంటింటికీ తిరిగి ప్రచార కార్యక్రమంను నిర్వహించారు. కార్యక్రమంలో నగర ఉపాధ్యక్షులు ప్రముఖ న్యాయవాది శివశంకర్‌రెడ్డి, కడప నగర ప్రధాన కార్యదర్శి జలతోటి జయకుమార్, పద్మశాలి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాస కోదండరాం, 6వ డివిజన్ సీనియర్ నాయకులు ఇప్పర్ల నాగేంద్ర నాయుడు, రాష్ట్ర మైనార్టీ ప్రధాన కార్యదర్శి నాజర్ అలీ, అల్లా బాకస్, నూరు బాష పాల్గొన్నారు.



కరపత్రం పంపిణీ చేస్తున్న అమీర్ బాబు

గ్రామాల్లో పర్యటిస్తున్న కేంద్ర బలగాలు, పోలీసులు

ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు

ప్రజాశక్తి - ఖాజీపేట

ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిపించడమే తమ లక్ష్యమని పోలీసులు తెలిపారు. సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ఎస్పి ఆదేశాల మేరకు పోలీసులు ఆదివారం కేంద్ర సాయుధ బలగాలతో కవాతు నిర్వహించారు. ఖాజీపేట సిఐ రామాంజులు ఆధ్వర్యంలో ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. సమస్యాత్మక గ్రామాలైన దుంపలగట్టు, తుడుములదిన్నె, మిడుతూరు, ఏటూరు, త్రిపురవరం, కొమ్మలూరు గ్రామాల్లో పర్యటించారు. ప్రజల్లో ఉన్న భయాందోళనలను పోగొట్టి, రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేలా ప్రశాంత వాతావరణం కల్పించడమే తమ ధ్యేయమని పోలీసులు ప్రజల్లో భరోసా నిస్తున్నారు.

ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి

ప్రజాశక్తి - వేంపల్లె

సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి ఈనెల 13న జరగనున్న ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సిఐ చాంద్‌బాషా కోరారు. ఆదివారం మండలంలోని అలవలపాడు, రామిరెడ్డిపల్లి, ముతుకూరు, టి.వెలమవారిపల్లె, బక్కన్నగారిపల్లె, వేంపల్లె గ్రామాల్లో ఎస్పి, పులివెందుల డిఎస్పి ఆదేశాల మేరకు సాయుధ పోలీసులతో కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ భయం లేకుండా ప్రతి ఒక్కరూ ఓటు వేయాలని కోరారు. ప్రజలకు తాము అండగా ఉన్నామని తెలిపారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఎన్నికల సమయంలో ఘర్షణలకు దిగితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఐ ప్రవీణ్‌కుమార్, ఆర్ఎస్ఐ చంద్రశేఖర్, సాయుధ పోలీసులు పాల్గొన్నారు.

అధికారంలోకి రాగానే రిజిస్ట్రేషన్ల ప్రక్రియలో మార్పు

ప్రజాశక్తి - చాపాడు

టిడిపి అధికారంలోకి రాగానే రిజిస్ట్రేషన్ల ప్రక్రియలో మార్పు చేపడతామని టిడిపి జిల్లా అధికార ప్రతినిధి పి.మునిశేఖర్‌రెడ్డి తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ సీఎం జగన్ మన భూముల మీద కన్ను వేశారన్నారు. రైతులను బానిసలను చేయాలనుకుంటున్నారని, అడంగల్ దగ్గర నుంచి పట్టాదార్ పాస్‌బుక్ కూడా లేకుండా చేయాలనుకుంటున్నారన్నారు. ఏపీ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్-2023 ఒక బోగస్ చట్టం అని, తద్వారా ప్రజల భూములపై జగన్, ఆయన ప్రయివేట్ సైన్యం పెత్తనం పెరుగుతుందన్నారు. ఏదైనా భూముల మీద సమస్యలు వచ్చినప్పుడు సివిల్ కోర్టులో అప్పీల్ చేసుకునే అవకాశం ఉండేదన్నారు. ఇప్పుడు ఉండే యాక్ట్ ద్వారా సామాన్య రైతులు, ప్రజలు ఏదైనా సమస్య ఉంటే ఏకంగా హైకోర్టులోనే అప్పీల్ చేసుకునేలా ఈ యాక్ట్ ఉందన్నారు. ఇది సామాన్య ప్రజలకు వీలు పడుతుందా అని ప్రశ్నించారు. టైటిల్ యాక్ట్ సెక్షన్ 41 ప్రకారం సివిల్ కోర్ట్ ప్రమేయాన్ని నిషేధించడానికి కేంద్ర ప్రభుత్వం కూడా తప్పు పట్టిందన్నారు. జూన్ 7 వరకు ఎలాంటి రిజిస్ట్రేషన్లు చేసుకోకుండా మే 13 జరగబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని అత్యధిక మెజారిటీతో గెలిపించాలన్నారు.

నేడు బిటి పల్లెలో వైఎస్.భారతి ఇంటింటి ప్రచారం

ప్రజాశక్తి - చక్రాయపేట

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మో హన్‌రెడ్డి సతీమణి వైఎస్.భారతి సోమవారం మండలంలోని సురభి గ్రామం బాల తిమ్మయ్యగారి పల్లె (బిటి పల్లె)లో ఇంటింటి ప్రచారం నిర్వహించనున్నట్లు వైసిపి మండల ఇన్‌ఛార్జి వైఎస్ కొండారెడ్డి తెలిపారు. కార్యక్రమానికి మండలంలోని ప్రజాప్రతి నిధులు, నాయకులు, అభిమానులు, అక్క చెల్లెమ్మలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి రావాలని ఆయన కోరారు. ప్రచారం ఉదయం ఏడు గంటల నుంచి ప్రారం భమవు తుందన్నారు.

టిడిపితోనే సంక్షేమం, అభివృద్ధి సాధ్యం



మాట్లాడుతున్న టిడిపి ఎంపీ అభ్యర్థి చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డి

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

స్థానిక రూరల్ పరిధిలోని కొత్తపల్లి పంచాయతీ అమృత్‌నగర్‌లో 150 కుటుంబాలు మాజీ ఎంపిపి నంద్యాల రాఘవరెడ్డి, టిడిపి కడప పార్లమెంట్ అభ్యర్థి చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డి ఆధ్వర్యంలో వైసిపి నుంచి టిడిపిలో చేరాయి. ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరదరాజులరెడ్డికి మద్దతుగా స్థానిక పంచాయితీ సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి సమక్షంలో టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా భూపేష్‌రెడ్డి మాట్లాడుతూ టిడిపి మేనిఫెస్టో చంద్రబాబు ప్రకటించిన సూపర్ సిక్స్‌కు ఆకర్షితులై టిడిపిలో చేరారని తెలిపారు. రాబోయే టిడిపి ప్రభుత్వంలో సంక్షేమంతోపాటు అభివృద్ధి, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మల్లెల లింగారెడ్డి, మండల కన్వీనర్ బోడేల బాబుల్‌రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ వియస్ ముక్తియార్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ జబీబుల్లా పాల్గొన్నారు. టిడిపిలో చేరినవారిలో షేక్ ఖాదర్ బాషా, షేక్ నూర్‌బాషా (గోర), షేక్ ఫయాజ్, సాయి, కిషోర్, అజిజ్, చరణ్, షారుక్, షేక్ మున్నా, బాబా, సలీం షేక్ సద్దాం, పవన్, కమాల్, హుస్సేన్ పీర్, షేక్ ఇస్మాయిల్, చిన్నరెడ్డి, లక్ష్మి, సుబ్బమ్మ, నాగ్గమ్మ ఉన్నారు.

చెల్లెలుకు న్యాయం చేయలేని సిఎం..

ప్రజాశక్తి - చక్రాయపేట

దేవరగుట్టుపల్లి ప్రచారంలో బీటెక్ రవి

చెల్లెలుకు న్యాయం చేయలేని ముఖ్యమంత్రి వెఎస్ జగన్మోహన్‌రెడ్డి రాష్ట్ర ప్రజలకు ఏం చేస్తారని పులివెందుల టిడిపి అభ్యర్థి బీటెక్ రవి అన్నారు. తన చిన్నాయన మాజీమంత్రి వైఎస్ వివేకానందరెడ్డి కుమార్తె సునీతరెడ్డికి జరగ్ న్యాయం చేయలేని విమర్శించారు. మండలంలోని నేరుసుపల్లె పంచాయితీ కొండప్పగారిపల్లె, దేవరగుట్టుపల్లె గ్రామాల్లో ఆదివారం ఆ గ్రామ మాజీ సర్పంచ్ సానే సుబ్బరామయ్య, సానే రాహుల్, పార్టీ మండల ఇన్‌ఛార్జి తాళ్లపల్లి మహేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి ఘనస్వాగత పలికారు. టిడిపి హయాంలోనే నియోజకవర్గానికి నీటిని తెప్పించిన ఘనత చంద్రబాబుదే అన్నారు. కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి తుడమలదిన్నె రాధా కృష్ణయ్య, మాజీ ఎంపీటీసీ నరసింహులు, మండల ఉపాధ్యక్షుడు ఎద్దుల చంద్ర, కొండప్పగారిపల్లె వెంకట్రామిరెడ్డి, శివరామిరెడ్డి, బాలే రామాంజనేయరెడ్డి, దేశాయ్ గంగిరెడ్డి, మహాదేవపల్లె రమేష్, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

సైకిల్‌ను మరువలేకనే టిడిపిలోకి..

ప్రజాశక్తి - వేంపల్లె

సైకిల్‌ను మరిచి పోలేకనే మౌనంగా ఉన్న టిడిపి కార్యకర్తలు మళ్లీ పార్టీలోకి వలసలు వస్తున్నట్లు టిడిపి పులివెందుల అసెంబ్లీ అభ్యర్థి బిటెక్ రవీంద్రనాథ్‌రెడ్డి అన్నారు. ఆదివారం వేంపల్లెలోని శ్రీచైతన్య పాఠశాల వీధిలో ఉన్న టిడిపి నాయకుడు నల్లగారి కృష్ణారెడ్డి పార్టీలోకి మళ్లీ రావడం సంతోషంగా ఉందని బీటెక్ రవి అన్నారు. చాల మంది నాయకులు, కార్యకర్తలు టిడిపిని వీడలేకున్నారని తెలిపారు. పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొని తన విజయానికి కృషి చేయాలని కోరారు. అంతకుముందు బిడ్డాల మిట్టలో మైనార్టీ కన్వీనర్ తెలంగాణ వలి ఆధ్వర్యంలో టిడిపిలో చేరిన వారికి పార్టీ కండువాలు వేసి బిటెక్ రవి ఆహ్వానించారు. శ్రీచైతన్య ప్రాంతంలో ఉన్న మనోహర్, శ్రీను, పాలగిరి చెంద్రాయుడు, ఎస్.గణేష్‌రెడ్డి, శివ భాస్కర్, కిషోర్, అనిల్‌కుమార్, కిరణ్, సంతోష్‌కుమార్ రెడ్డి, వినయ్‌కుమార్, అంజనప్ప, శివకుమార్, సాయివర్ధన్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో ఎస్సీ జయరామిరెడ్డి, మహమ్మద్ షబ్బీర్, తెలంగాణ వలి, బాలకృష్ణారెడ్డి, శేషారెడ్డి, రెడ్డి కిషోర్, మహమ్మద్ ఇనాయతుల్లా, పివి రమణ, శ్రీరామిరెడ్డి, జగన్నాథరెడ్డి, బాలస్వామిరెడ్డి, రజనీకాంత్‌రెడ్డి, గోటూరు మల్లికార్జున, శివతోపాటు పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

కూటమిలోకి 100 కుటుంబాలు

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

మండలంలోని ఉప్పలపాడు గ్రామానికి చెందిన సుమారు 100 కుటుంబాలు ఆదివారం సాయంత్రం ఎన్‌డిఎ కూటమిలోకి మాజీ ఎమ్మెల్సీ దేవగుడి నారాయణరెడ్డి సమక్షంలో చేరారు. ఈ సందర్భంగా నారాయణరెడ్డి మాట్లాడుతూ పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి సముచిత స్థానం కల్పిస్తామన్నారు.

పార్టీలో చేరినవారితో నారాయణరెడ్డి

పాతకొత్త వారిని కలుపుకొని అభివృద్ధి పథంలో నడిపిస్తామన్నారు. ప్రతి ఒక్కరూ కష్టపడి రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి వేయించి పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తన కుమారుడు చదిపిరాళ్ల భూపేష్ సుబ్బారామిరెడ్డిని, ఎమ్మెల్యేగా చదిపిరాళ్ల ఆదినారాయణ రెడ్డిని అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో తెలుగుదేశం, బిజెపి, జనసేన, పార్టీ నాయకులు, కార్యకర్తలు, దేవగుడి కుటుంబ అభిమానులు పాల్గొన్నారు.

రోడ్ షోలో వైఎస్ సునీత

కాంగ్రెస్‌ను గెలిపించండి

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

జమ్మలమడుగు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని వైఎస్ సునీత కోరారు. ఆదివారం ఉదయం ముందుగా పెద్దముడియం మండలంలోని పెద్దపసుపుల గ్రామంలో వీధివీధి తిరుగుతూ కడప పార్లమెంట్ అభ్యర్థి వైఎస్ షర్మిలను గెలిపించాలని అభ్యర్థించారు. హస్తం గుర్తుకు ఓటేసి అఖండ మెజారిటీతో గెలిపిం చాలన్నారు. అనంతరం జమ్మలమడుగు పట్టణంలోని మోరగుడి మూడు రోడ్ల దగ్గర జమ్మలమడుగు ఇండిపెండెంట్ అభ్యర్థి అల్లే ప్రభావతి కారులో వెళుతుండగా ప్రచార రథం దిగి ఆమె ఎంపీగా షర్మిలను గెలిపించాలని కోరారు. అక్కడి నుంచి రామిరెడ్డిపల్లె మోటు, పెద్ద పసుపుల మోటు, తేరు రోడ్డు, పాత బస్టాండ్, ఆర్టీసీ బస్టాండ్, శ్రీకృష్ణదేవరాయల విగ్రహం వరకు వైఎస్ సునీత రోడ్ షో నిర్వహించారు. కార్యక్రమంలో జమ్మలమడుగు ఎమ్మెల్యే అభ్యర్థి పాముల బ్రహ్మానందరెడ్డి, నియోజకవర్గ పార్టీ ఇన్‌ఛార్జి పాసర్ల ప్రసాద్, పిసిసి అధికార ప్రతినిధి గూనూరు వెంకట్రావు, కాంగ్రెస్ నాయకులు శివమోహన్‌రెడ్డి, పాలాజీ వెంకటస్వామి, మర్రి ప్రకాశం, కడప జిల్లా మీడియా అధ్యక్షులు భూతమాపురం వెంకట సుబ్బారావు, యూత్ అధ్యక్షుడు గంధం సునీల్, సిపిఐ ప్రసాద్, సీపీఎం విజయ్‌కుమార్, మైలవరం, పెద్దముడియం మండల శాఖ అధ్యక్షులు, కార్యదర్శులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బెదిరిస్తున్న వైసిపి నాయకుడు

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

ప్రొద్దుటూరు వైసిపి నాయకుడు వడ్ల దాదాపీర్ తనకు మాయమాటలు చెప్పి బెదిరించి రెండేళ్లుగా శారీరకంగా హింసిస్తున్నాడని స్థానిక మోక్షగుండం వీధిలో నివాసముంటున్న అష్రాఫ్ జహ అనే అమ్మాయి ప్రెస్‌క్లబ్‌లో మీడియా సమావేశంలో ఆవేదన వ్యక్తం చేసింది. ఆదివారం తన తల్లి జమీలాతో కలిసి ప్రెస్‌క్లబ్‌లో విలేకరులతో ఆమె మాట్లాడుతూ వైసిపి నేత వడ్ల దాదాపీర్ ఇంట్లో అద్దెకు ఉన్న సమయంలో ఇంట్లో ఎవరూ లేనప్పుడు తనకు మాయమాటలు చెప్పి లొంగదీసుకున్నాడని తెలిపారు. అనంతరం తన వద్ద న్యూడ్ ఫొటోలు ఉన్నాయని తాను చెప్పినట్లు వినకుంటే వాటిని బయట పెడతానని బెదిరించి శారీరకంగా హింసిస్తున్నాడని ఆరోపించారు. ఇల్లు ఖాళీ చేసి వెళ్లిపోయినా వేధింపులు ఎక్కువయ్యాయని, ఆయన మాట వినకుంటే తన తల్లి జమీలాను చంపేస్తానని వడ్ల దాదాపీర్ బెదిరిస్తున్నాడని అష్రాఫ్ జహ వాపోయింది.

మాట్లాడుతున్న బాధితురాలు అష్రాఫ్ జహ

FORMAT C-1

Declaration about Criminal Cases

(As per the judgment Dt 25.09.2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 / 2011(Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name & Address of candidate : **CHADIPIRALLA BHUPESH SUBBARAMI REDDY** S/o C.NARAYANA REDDY, 37 years, resident of Door No.1/16, Devagudi (V), Jammalamadugu (M),YSR Kadapa(Dt), A.P.

Name of political party : **TELUGUDESAM PARTY**

Name of Election :**HOUSE OF PARLAMENT - 2024**

*Name of Constituency : **21-KADAPA PARLIMENT CONSTITUENCY**

I, **CHADIPIRALLA BHUPESH SUBBARAMI REDDY**, a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending Criminal cases

Sl.No.	Name of Court	Case No. and dated	Status of case(s)	Section(s) of Acts concerned	brief description of offence(s)
1	Junior 1st Class Magistrate, Jammalamadugu	Cr.N0.371/ 2023 29.08.2023	Pending trail	147, 148, 324, 506 r/w 149 IPC & Sec 3(1) (r) (s) of SC, ST(POA)Act	Alleged in participation of unlawful rioting, hurt by weapons, with criminal intimi dation with intent to humiliate a member of SC or ST in a public place.

(B) Details about cases of conviction for criminal offences

S.No.	Name of the Court and dates of orders	Description of offence & punishment imposed	Maximum punishment imposed
	NIL	NIL	NIL

CHADIPIRALLA BHUPESH SUBBARAMI REDDY

ఒరిగిన రైల్వేగేట్

ఆర్టీసి బస్సుపై పడిన రైల్వేగేట్

ప్రజాశక్తి - ముద్దనూరు

జమ్మలమడుగు నుండి ముద్దనూరుకు వస్తున్న ఆర్టీసి బస్సుపై రైల్వేగేట్ పడింది. స్థానికులు తెలిపిన సమాచారం ప్రకారం.. ఆదివారం ఉదయం జమ్మలమడుగు నుండి ముద్దనూరుకు వస్తున్న బస్సు స్థానిక రైల్వే మొదటి గేట్ దాటింది. పట్టాలు దాటి రెండవ గేట్ దాటుతుండగా గేట్‌మెన్ గమనించకుండా నిర్లక్ష్యంగా గేట్ వేయడంతో బస్సు వెనుక పడింది. దీంతో గేట్ ఒరిగింది. ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. గతంలో ఈ గేటుమెన్ ఇక్కడ విధులు నిర్వహిస్తున్న సమయంలో ఇలా రెండుసార్లు జరిగిందని స్థానికులు అంటున్నారు.

ముద్దనూరులో బోనాల పండుగ

ప్రజాశక్తి - ముద్దనూరు

స్థానిక ఎస్వీ గిరి కాలనీలో రాముల దేవాలయం వద్ద ఆలయ కమిటీ నిర్వాహకులు ఆదివారం బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. కాలనీలో దాదాపు 55 ఏళ్ల క్రితం శ్రీరామ దేవాలయం నిర్మాణం జరిగిందని కమిటీ సభ్యులు తెలిపారు. పురాతన ఆలయాన్ని పునర్నిర్మించి విగ్రహప్రతిష్టాపన చేశారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు 41 రోజులు ఆగమ శాస్త్ర నియమ నిబంధనలు పాటించి భక్తి శ్రద్ధలతో వేడుకలు నిర్వహించారు. వడపప్పు, పానకం, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సీతారాముల, లక్ష్మణ, ఆంజనేయ స్వామి, విగ్రహాలను ఘనంగా ఊరేగించారు. గ్రామదేవతలకు డప్పు వాయిద్యాలతో బోనాలు సమర్పించారు.

బోనాలతో వెళుతున్న మహిళలు

భగభగ మండుతున్న సూర్యుడు

ఉదయం 9 గంటలు కాకముందే ఉక్కపోత.. అల్లాడుతున్న వృద్ధులు, చిన్నారులు

గొడుగుతో రోడ్డుపై నడుస్తున్న వృద్ధుడు

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

ఈ ఏడాది వేసవిలో ఎండలు భగ్గుమంటున్నాయి, ఉష్ణోగ్రతలు పెరిగిపోతూ ఉండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వృద్ధులు, చిన్నారులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. రైతులు, వ్యవసాయ కూలీలు, కార్మికులు, చిరు వ్యాపారులు ఎండలకు అలమటిస్తున్నారు. ఈ ఏడాది తీవ్ర వర్షాభావం నెలకొనడంతో ఎండలు మరీ ఎక్కువగా ఉన్నాయని ప్రజలు అల్లాడిపోతున్నారు. ఉదయం 9గంటలు కాకముందే వేడి తీవ్రత పెరుగుతోంది. వడగాలులు వీస్తున్నాయి. ఒక వర్షం పడితే బాగుంటుందని ఎదురుచూస్తున్నారు. ఇంకా దాదాపు 45 రోజులు గడిస్తే కానీ వాతావరణం చల్లబడే అవకాశం లేదు. దేశంలో ఏప్రిల్ నుంచి జూన్ వరకు మూడు నెలలపాటు ఎండలు మండిపోనున్నాయని, విపరీతమైన వేడి వాతావరణం నెలకొంటుందని భారత వాతావరణ విభాగం (ఐఎండి) ప్రకటించింది. దీనికి తోడు వేడిగాలులు ప్రజలు ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. గుజరాత్, మధ్య మహారాష్ట్ర, ఉత్తర కర్ణాటక, రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఒడిశా, ఉత్తర ఛత్తీస్‌గఢ్, ఆంధ్రప్రదేశ్‌లలో వేడిగాలుల ప్రభావం తీవ్రంగా ఉండనుందని మహాపాత్ర చెప్పారు. తీవ్రమైన ఎండలకు తిరిగేవారు వడదెబ్బ, డయేరియా వాటికి గురికావాల్సి వస్తుందని వైద్యులు చెబుతున్నారు. వీలైనంతవరకు మంచినీళ్లు ఎక్కువగా తాగాలని సూచిస్తున్నారు. దూర ప్రాంతాలకు ప్రయాణం చేయకపోవడం శ్రేయస్కరం. అత్యవసర పరిస్థితులలో వెళ్లాల్సి వస్తే తగు జాగ్రత్తలు తీసుకోవడం మంచిదని వైద్యులు అభిప్రాయపడుతున్నారు. జూన్ నెలలో నైరుతి రుతుపవనాల ప్రభావం వల్ల వర్షాలు వస్తే వాతావరణం కాస్త చల్లబడుతుంది. అనంతరం ఉపశమనం లభిస్తుంది. ప్రతి ఒక్కరూ వేసవి కాలం ముగిసే వరకు జాగ్రత్తలు తీసుకొని ఆరోగ్యాలను కాపాడుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు.

స్కూటీపై ముసుగు వేసుకొని వెళుతున్న మహిళలు

ఘనంగా కమ్యూనిస్టు యోధుడు 'పొన్నతోట' వర్ధంతి

మాట్లాడుతున్న రాష్ట్రపతి అవార్డు గ్రహీత గంగాధర్‌రెడ్డి

ప్రజాశక్తి - సింహాద్రిపురం

కమ్యూనిస్టు యోధుడు పొన్నతోట వెంకటరెడ్డి 34వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం అంకాలమ్మ గూడూరులో ఉన్న పొన్నతోట వెంకటరెడ్డి స్థూపం దగ్గర వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పతి అవార్డు గ్రహీత పొన్నతోట గంగాధర్‌రెడ్డి మాట్లాడుతూ వెంకటరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చేనేత సహకార సంఘం, ఐక్య ఉపాధ్యాయుల సహాయ సహకారాలతో బ్రహ్మాండమైన ఎర్రజెండాల ప్రదర్శనతో పులివెందులలో కడప జిల్లా కమ్యూనిస్టు పార్టీ ప్రథమ మహాసభను విజయవంతంగా నిర్వహించారన్నారు. పార్టీ నిర్మాణం కోసం బలమైన పునాదులు వేసిన వ్యక్తి వెంకట్ రెడ్డి అని కొనియాడారు. కమ్యూనిస్టు పార్టీ ఉద్యమ నిర్మాణ అగ్రగన్యులలో ఒకరైన వెంకటరెడ్డి 1947 సెప్టెంబర్ 15న కమ్యూనిస్టు పార్టీ జిల్లా ఆర్గనైజర్‌గా పనిచేశారన్నారు. వెంకట్ రెడ్డి సేవలను వక్తలు కొనియాడారు. కార్యక్రమంలో ప్రసాద్‌రెడ్డి, సరళ, అజయ్, కె.విశ్వనాథ్ రెడ్డి, రవి, గోపాల్‌రెడ్డి, ఆర్ఎంపి వైద్యుడు చిన్న, పోస్ట్ శివుడు, నక్కల పల్లి కొండారెడ్డి, జర్నలిస్టు నాగభూషణం, పొన్నతోట కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ప్రేక్షకులను అలరించిన నృత్యాలు

పులివెందుల టౌన్ : శిల్పారామంలో చిన్నారులు చేసిన నృత్యాలు ప్రేక్షకులను అలరించాయి. ఆదివారం వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా డ్యాన్స్ మాస్టర్ సూర్య, అమరావతి, సూర్య డ్యాన్స్ అకాడమీ, మదనపల్లి వారి చిన్నారుల ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ప్రేక్షకుల నుంచి విశేషస్పందన వచ్చింది. కార్యక్రమంలో నృత్య శిక్షకుడు సూర్య, పరిపాలన అధికారి సుధాకర్, సిబ్బంది పాల్గొన్నారు.

నృత్యం చేస్తున్న చిన్నారులు

ఉచిత ఖత్నాకు విశేష స్పందన

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

పట్టణ పరిధిలోని దొండపాడు రస్తాలోని మసీదులో మస్జిద్-హిదాయ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఉచిత వడుగులు (ఖత్నా) కార్యక్రమానికి విశేషస్పందన లభించింది. కార్యక్రమంలో దాదాపు 60 మంది ముస్లిం, నూర్‌బాషా చిన్నారులకు డాక్టర్ ఇజాద్ అహ్మద్, డాక్టర్ ఆజాద్ సహకారంతో వడుగులు ఉచితంగా నిర్వహించినట్లు కమిటీ సభ్యులు కమల్ బాషా, షరీఫ్, చాంద్‌బాషా తెలిపారు. చిన్నారులకు మందులు, దుస్తులు, గోధుమ పిండి, నూనె, బ్రెడ్, ఒఆర్ఎస్ ప్యాకెట్లను ఉచితంగా పంపిణీ చేశారు. ఖత్నా కార్యక్రమం అనంతరం కడపకు చెందిన బహుద బ్లడ్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో 24 మంది రక్తదానం చేశారు. కమిటీ సభ్యులు కమల్, షరీఫ్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఉచిత ఖత్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. అత్యవసర పరిస్థితుల్లో ఎవరూ కూడా రక్తం అందక చనిపోకూడదనే ఉద్దేశంతో దాతల సహకారంతో రక్తదాన కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. కార్యక్రమంలో అబిద్ హుజరత్, జుబేర్షా, పెద్ద ఇమాం బాషా, యూసఫ్, రియాజ్, హర్షద్, ఇర్ఫాన్ పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో రైతు మృతి

ఖాజీపేట: మండల పరిధిలోని సిద్ధాంతపురం గ్రామానికి చెందిన రైతు కందుల రామిరెడ్డి (49) విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానికులు, కుటుంబ సభ్యుల వివరాల మేరకు.. కందుల రామిరెడ్డి గ్రామ సమీపంలోని తన పొలంలో పశుగ్రాసాన్ని సాగు చేశారు. ఆ పొలానికి నీరు పెట్టేందుకు వ్యవసాయ మోటర్ వద్దకు వెళ్లి, ఆన్‌చేస్తుండగా ప్రమాదానికి గురయ్యాడు. మృతుడికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. రామిరెడ్డి మృతితో గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. ప్రభుత్వం స్పందించి రైతు కుటుంబానికి ఆర్థికసాయం అందించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

మృతి చెందిన కందుల రామిరెడ్డి

మహారాజశ్రీ డిప్యూటి రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్/ఆర్బిట్రేటర్ కర్నూలు.

DRN/CF No. 05/2024

మెస్సర్స్ శ్రీరామ్ రాఘవేంద్ర చిట్స్ ప్రైవేట్ లిమిటెడ్ కర్నూలు బ్రాంచి ... డిస్ప్యూటెంట్

వర్సెస్

P. Vijay Kumar మరియు 3 ఇతరులు

...అపొనెంట్స్

అపొనెంట్స్ 1 & 2 గురికి నోటీసులు

Opponents :

1. P. Vijay Kumar, S/o. P. George, Engineering Consultant, O/o. MPDO Office, Mylavaram, Kadapa District.

2. B. Sankar Naik, S/o. B. Peeru Naik, Civil Asst. Surgeon, R/o.No. C16, C.L. Colony, Yerragunta, Kadapa District.

...అపొనెంట్స్

డిస్ప్యూట్ బాకీమొత్తం రూ. 6,85,398/- రాబట్టుకొనుటకుగాను మీపైన దాఖలు చేసిన డిస్ప్యూట్‌లో 1 నుండి 2వ అపొనెంట్స్ అయిన మీరు 17-05-2024వ తేది రోజున ఉదయం 11:00 గంటలకు మీరుకాని మీ తరపు న్యాయవాది ద్వారా కాని హాజరై మీకు ఏమైనా ఆక్షేపణలు వున్న యెడల తెలుపుకోవలెను. లేని యెడల సదరు డిస్ప్యూట్ దావా కేసు మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా : 17-05-2024

బై ఆర్డర్ ఆఫ్ ది డిప్యూటి రిజిస్టర్ ఆఫ్ చిట్స్/ఆర్బిట్రేటర్, నంద్యాల.

FORMAT C-1

Declaration about Criminal Cases

(As per the judgment Dt 25.09.2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 /2011(Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name & Address of candidate : **SIVA NARAYANA REDDY CHADIPIRALLA,** S/o SIVA SHANKAR REDDY, 57 years, resident of Door No. 2/75, Devagudi (V), Jammalamadugu (M),YSR Kadapa(Dt), A.P.

Name of political party : **INDEPENDENT**

Name of Election : **Legislative Assembly Andrapradesh - 2024**

*Name of Constituency : **131 - JAMMALAMADUGU ASSEMBLY CONSTITUENCY**

I, **SIVA NARAYANA REDDY CHADIPIRALLA**, a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending Criminal cases

Sl.No.	Name of Court	Case No. and dated	Status of case(s)	Section(s) of Acts concerned	brief description of offence(s)
1	Junior 1st Class Magistrate, Jammalamadugu	Cr.No.277/ 2018	Charged on 20-12-2019, CC No.476/ 2019	U/s 324,342 r/w 34 IPC	Alleged in participation of rioting, causing Hurt by confining a person with common intention

(B) Details about cases of conviction for criminal offences

S.No.	Name of the Court and dates of orders	Description of offence & punishment imposed	Maximum punishment imposed
	NIL	NIL	NIL

SIVA NARAYANA REDDY CHADIPIRALLA

సమావేశంలో మాట్లాడుతున్న కమాండెంట్ ఇన్స్పెక్టర్ లోకేష్ కుమార్

యువత దేశం కోసం ముందుకు రావాలి

ప్రజాశక్తి-మదనపల్లి

యువత దేశం కోసం ముందుకు రావాలని ఎస్-ఎస్బి కంపెనీ కమాండర్ లోకేష్కుమార్ అన్నారు. మదనపల్లి సమీపంలోని పుంగనూరు రోడ్డులో గల ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాలలో సెంట్రల్ ఆర్మ్ పోలీస్ ఫోర్స్ ఆధ్వర్యంలోని సహస్ర సీమాబల్ (ఎస్ఎస్బి)కంపెనీ కమాండర్ ఇన్స్పెక్టర్ లోకేష్కుమార్ విచ్చేసి యువతకు సందేశాన్ని ఇచ్చారు. దేశం నిర్మాణంలో యువత కీలక పాత్ర, దేశాభివృద్ధి యువతరాల చేతుల్లోనే ఉందన్నారు. దేశ జనాభాలో యువత ప్రధాన సహకారి కాబట్టి వారి సాధికారిక మార్పుని కలిగిస్తుందని అన్నారు. యువకులు పూర్తిస్థాయి సామ ర్థ్యాన్ని కలిగి ఉన్నందున దేశానికి వెన్నుముక అన్నారు. దేశం మంచి చెడులను నిర్ణయించే భవిష్యత్తు యువత సమాజంలో మార్పు తీసుకురాగల సామర్థ్యం యువతకు ఉందన్నాని చెప్పారు. యువత దేశానికి ఉపయోగపడే సరికొత్త ఆలోచనలు, నైపుణ్యాలతో నిండి ఉందని పేర్కొన్నారు. కంపెనీ సెకండ్ ఇన్ కమాండెంట్ సబ్ ఇన్స్పెక్టర్ అనిల్కుమార్శర్మ మాట్లాడుతూ యువతను క్రమశిక్షణతో మలచబడితే మంచి ఫలితాన్ని ఇస్తుందని తెలిపారు. యువత చురుగ్గా, సానుకూలంగా పాల్గొనడం వలన దేశానికి ఉజ్వల భవిష్యత్తు సాధించవచ్చునని పేర్కొన్నారు. కళాశాల డైరెక్టర్, డాక్టర్ ఎస్.రామలింగారెడ్డి మాట్లాడుతూ దేశానికి యువత వెన్నుముక లాంటి వారని, వారు సక్రమమైన మార్గంలో నడిస్తే దేశానికి ఎంతో ప్రయోజనం చేకూరుతుందని చెప్పారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.సతీష్బాబు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థినికి బహుమతి అందిస్తున్న జెవివి నాయకులు

వేసవి వినోదం సద్వినియోగం చేసుకోండి

ప్రజాశక్తి-రాయచోటి

అనుభవ పూర్వక అభ్యాసం వ్యక్తులకు సృజనాత్మకత, ఆవిష్కరణ, బృంద సహకారం, విమర్శనాత్మక ఆలోచన వంటి నైపుణ్యాలను అందిస్తుందని జనవిజ్ఞాన వేదిక రాయచోటి మండల శాఖ అధ్యక్షులు ఆంజనేయులు పేర్కొన్నారు. ఆదివారం జెవివి ఆధ్వర్యంలో పట్టణంలోని ఒక ప్రయివేట్ పాఠశాలలో ఏర్పాటుచేసిన వేసవి వినోదం శిక్షణ శిబిరంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన బయారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు సైన్స్ ప్రయోగాలపై ఆసక్తిని పెంపొందించి, వారి నైపుణ్యాభివృద్ధికి దోహదం చేస్తున్న జనవిజ్ఞాన వేదిక వారిని అభినందించారు. విద్యార్థులకు వినోదం, విజ్ఞానానికి సంబంధించిన కృత్యాలలో గెలుపొందిన విద్యార్థులకు నాగశేషారెడ్డి బహుమతులు అందించారు.ఈ వేసవిలో పిల్లలందరూ వేసవి వినోదం శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలు పునిచ్చారు. కార్యక్రమంలో శేషారెడ్డి, ఆంజనేయులు, ప్రకాష్ రెడ్డి పాల్గొన్నారు.

ఇండియా వేదిక అభ్యర్థులను గెలిపించండి

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

ప్రజా స్వేచ్ఛకు సంకెళ్లు వేస్తూ ప్రజల హక్కులకు భంగం కలిగిస్తున్న బిజెపి, టిడిపి, వైసిపి, జనసేన పార్టీలను ఓడించి ఇండియా వేదిక అభ్యర్థులను గెలిపించాలని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాల నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఆదివారం రాజంపేట పట్టణంలో రాజంపేట అసెంబ్లీ సిపిఐ అభ్యర్థి బుక్కే విశ్వనాథ్నాయక్ను ఆదరించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి.ఈశ్వరయ్య, సిపిఐ జిల్లా కార్యదర్శి పి.ఎల్ నరసింహులుతో పాటు ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మోడీ మాటలకు, చేతలకు పొంతన లేదని, మోడీ గ్యారంటీ అంటే దేశాన్ని పతనావస్థకు నెట్టడం కార్పొరేట్లకు కట్టుబెట్టడమే అన్నారు.

అగ్రిగోల్డ్ బాధితుల కోసం న్యాయ పోరాటం :'ముప్పాల'

మాట్లాడుతున్న ముప్పాల నాగేశ్వరరావు

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

అగ్రిగోల్డ్ బాధితులకు పూర్తి న్యాయం జరిగేవరకు పోరాటం ఆగదని అగ్రిగోల్డ్ కస్టమర్స్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు ముప్పాల నాగేశ్వరరావు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జి.ఈశ్వరయ్య, వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బెల్లంకొండ శ్రీనివాసులు తెలిపారు. ఆదివారం అగ్రిగోల్డ్ బాధితుల సమావేశం స్థానిక ఎఐటియుసి కార్యాలయంలో సుబ్బరాజు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గంలోని పలువురు అసోసియేషన్ బాధ్యులు, బాధితులు పాల్గొని అగ్రిగోల్డ్ కంపెనీకి వేలకోట్ల ఆస్తులు ఉన్నప్పటికీ రాష్ట్ర ముఖ్యమంత్రి తన హామీని అమలు చేయకపోవడం దారుణం అన్నారు. స్థానిక అసోసియేషన్ నేత కట్టా కృష్ణయ్య మాట్లాడుతూ మరణించిన బాధితులకు పది లక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియా అని చెప్పి ఒకరికి కూడా పరిహారం ఇవ్వకుండా ముఖ్యమంత్రి మోసగించారని ఆవేదన వ్యక్తం చేశారు. మరణించిన బాధితుడు ప్రసాద్ కుమార్తె బి.శివజ్యోతి మాట్లాడుతూ తన తండ్రి మరణించి మూడు సంవత్సరాలు దాటినా ప్రభుత్వం ఎలాంటి సహాయం అందించలేదని, ఇద్దరి ఆడ పిల్లలును చదివిస్తూ తన తల్లి నరకయాతన పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. నియో జకవర్గంలోని పలు మండలాలు నుంచి పాల్గొన్న భాదితులు మాట్లాడుతూ తమకు పూర్తి న్యాయం జరిగే వరకూ ప్రభుత్వాలపై పోరాటం కొనసాగిస్తూ న్యాయపరమైన పోరాటం కూడా చేయాలని సూచించారు. ఈశ్వరయ్య మాట్లాడుతూ రాజంపేట నియోజకవర్గంలో పోటీ చేస్తున్న సిపిఐఅభ్యర్థి బుక్కే విశ్వనాధ్నాయక్ కు మద్దతు ఇచ్చి గెలిపించాలని కోరారు. నియోజకవర్గ ఇండియా వేదిక అభ్యర్థి బుక్కే విశ్వనాథ్ నాయక్ మాట్లాడుతూ అగ్రిగోల్డ్ బాధితుల తరపున అసోసియేషన్ చేసిన పోరాటం ఒక నూతన చరిత్ర సృష్టించిందన్నారు. తనకు మద్దతు ఇవ్వమని కోరుతూ బాధితులకు న్యాయం జరిగే వరకు వారితో ఉంటానని వాగ్దానం చేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బెల్లంకొండ శ్రీనివాసులు, సిపిఐ జిల్లా కార్య దర్శి పి.ఎల్.నరసింహులు, సాంబశివ, ఎఐటియుసి రాజం పేట నియోజకవర్గ కార్యదర్శి ఎం.ఎస్ రాయుడు, కరణం మల్లిఖార్జున, పెంచలయ్య, మల్లిక, నదియా, మాధవి పాల్గొన్నారు.

'ఎన్నికల భారతం' పుస్తకావిష్కరణ

ప్రజాశక్తి-మదనపల్లి

స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో అభ్యుదయ రచయితల సంఘం ప్రచురించిన 'ఎన్నికల భారతం' పుస్తకావిష్కరణ ఘనంగా నిర్వహించారు. ఈ పుస్తకావిష్కరణ సమావేశానికి అన్నమయ్య జిల్లా అభ్యుదయ రచయితల సంఘం అధ్యక్షులు పోతబోలు రెడ్డప్ప అధ్యక్షత వహించారు. ప్రముఖ రచయిత టిఎస్ఎ కృష్ణమూర్తి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అధ్యక్షులు రెడ్డప్పమాట్లాడుతూ పుస్తకంలోని ముందుమాటలో పేర్కొన్నట్లు ప్రజా రచయితలు తన గ్రామం, ప్రాంతం, రాష్ట్రం, దేశం, ప్రపంచంలో జరిగే సంఘటనలకు స్పందిస్తూ పాలకపక్ష దురాగతాలను, ప్రజా వ్యతిరేక విధానాలు నిరసిస్తూ అక్షరాగ్ని కురిపిస్తారని, ప్రజా ఉద్యమాలకు, పోరాటాలకు సంఘీభావం ప్రకటిస్తారని, వాటికి తాత్విక భావజాలాన్ని సమకూరుస్తారని పేర్కొన్నారు. ముఖ్య అతిథి ప్రముఖ రచయిత టి.ఎస్.ఎ కృష్ణమూర్తి మాట్లాడుతూ అభ్యుదయ రచయితల సంఘం 1982లో 'అరాజకీయం' 2021లో 'హలంతో కలం', అలాగే 2022లో 'ఉక్కు కవనం' తర్వాత 2023లో 'మణిపూరు మంటలు' కవితా సంకలనాలు తీసుకువచ్చారని అన్నారు. ఇప్పుడు సందర్భోచితంగా 'ఎన్నికల భారతం' అన్న కవితా సంకలనం తీసుకురావడం జరిగిందని ఇందులో ప్రత్యేకించి ఓటరు చైతన్యమే ధ్యేయంగా కవిత్వం వచ్చిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా అభ్యుదయ రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి కవితశ్రీ, కార్యవర్గ సభ్యులు రచయిత్రులు మోహనవల్లి, రామిగాని ఉమాదేవి, కళాశాల ఆంగ్ల అధ్యాపకులు మోహన్బాబు, ప్రజా చైతన్య స్రవంతి అధ్యక్షులు గొల్లపూడి తిరుపతిరావు, శ్రీనివాసులునాయుడు పాల్గొన్నారు.

పుస్తకావిష్కరణలో రచయితలు

క్షత్రియులు త్యాగమూర్తులు : ఎంపీ

సమావేశంలో మాట్లాడుతున్న మిథున్రెడ్డి

ప్రజాశక్తి-రైల్వేకోడూరు

క్షత్రియులు త్యాగమూర్తులని రాజంపేట ఎంపీ అభ్యర్థి పెద్దిరెడ్డి మిథున్రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం రాజ్ కన్వెన్షన్లో క్షత్రియ నాయకులు, వైసిపి రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సభ్యులు ముప్పాల హేమనవర్మ ఆధ్వర్యంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఎం.సుబ్బరామరాజు అధ్యక్షతన వైసిపి క్షత్రియుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మిథున్రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అల్లూరి సీతారామరాజు దేశం కోసం బ్రిటిష్ వారితో పోరాడి అతి చిన్న వయసులోనే తన ప్రాణాలర్పించారని అన్నారు. క్షత్రియులు మనసున్న వారని వారి ఆదరాభిమానాలు తాను స్వయంగా చూస్తున్నానని అన్నారు. రాబోయే ఎన్నికలలో వారు ఐక్యంగా వైసిపికి మద్దతు తెలపాలని ఆయన కోరారు. ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు మాట్లాడుతూ క్షత్రియులు ఎంతో సౌమ్యులని వారి ప్రేమను రాగాలు మరువలేనివని అన్నారు. తన రాజకీయ ఆరంగేట్రం నుంచి క్షత్రియులు తనకు ఎంతో సహాయ సహకారాలు అందిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో క్షత్రియ నాయకులు సూరాపురాజు శివరామరాజు, ఎం.చంద్రరాజు,ఎం దినకర్రాజు, కేజిఎఫ్ సినిమా నటుడు గరుడరాజు, సుదర్శన్రాజు, ప్రతాప్రాజు, సిద్దేశ్వరరాజు, గోవర్ధన్రాజు, చంద్రశేఖర్ రాజు పాల్గొన్నారు.

టిడిపితోనే బిసిల ప్రయాణం

ప్రజాశక్తి- రామసముద్రం

టిడిపితోనే బిసిలు ప్రయాణం చేస్తారని మండల టిడిపి అధ్యక్షుడు గౌనివారి విజయ్కుమార్గౌడ్ పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని మట్లవారిపల్లి వద్ద ఆర్.నడుంపల్లి, పెద్దకురపల్లి పంచాయతీలలోని బిసిలతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. నాటి నుండి నేటి వరకు టిడిపికి బిసిలు వెన్నెముకని చెప్పారు. అరికెల మానేవారిపల్లి పంచాయతీలలో మదనపల్లి అసెంబ్లీ అభ్యర్థి షాజహాన్బాషా కుమారుడు జునైద్ అక్బరితో కలిసి ద్విచక్ర వాహనాలతో భారీగా ర్యాలీ నిర్వహించారు.కార్యక్రమంలో ఐటిడిపి శ్రీనాథ్రెడ్డి, బ్రహ్మానంద రెడ్డి శ్రీనివాస్గౌడ్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సుదర్శనం

దళిత ద్రోహి సిఎం జగన్

మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు సుదర్శన్

ప్రజాశక్తి-నిమ్మనపల్లె

రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా జగన్మోహన్రెడ్డి అధికారం చేపట్టిన నాటి నుంచి దళితులపై దౌర్జన్యాలు, అత్యాచారాలు, హత్యలు మితిమీరిపోయాయని, దళిత ద్రోహిగా సిఎం జగన్ అని మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు యమలా సుదర్శన్ అన్నారు. ఆదివారం మండలోని రెడ్డివారిపల్లి పంచాయతీ పరిధిలో టిడిపి ఎన్నికల ప్రచారంలో టిడిపి యువ నాయకులు జునైద్ అక్బరి, రాజంపేట పార్లమెంటరీ టిడిపి అధికార ప్రతినిధి ఆర్జె.వెంకటేష్ లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి పరిపాలనలో రాష్ట్రంలో దళితులను అణచివేశారని, వారిపై నిరంతరం హత్యలు జరుగుతున్నా, దౌర్జన్యాలు, దాడులు జరుగుతున్నా ప్రశ్నించేవారు కానీ, కాపాడేవారు కానీ కరువయ్యారని అన్నారు.ఎస్సి, ఎస్టి కార్పొరేషన్ ద్వారా దళితులకు అందుతున్న 29 రకాల పథకాలను నిర్వీర్యం చేసి, ఎస్సి, ఎస్టి కార్పొరేషన్ నిధులను నవరత్న పథకాలకు మళ్లించిన ఘనుడు సిఎం జగన్ అన్నారు. మాల మహానాడు జిల్లా కార్యదర్శి వీరనాల మాణిక్యం, జయన్న, శ్రీపతి, జనసేన పార్టీ నాయకులు కళ్యాణ్ సింగ్, ప్రదీప్ సింగ్, పద్మావతి, ఈతకట్ట చంద్రశేఖర్, ఆఫ్రోజ్ పాల్గొన్నారు.

అందుబాటులో లేని వారికి ఓట్లు అడిగే హక్కు లేదు

- ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి

ప్రజాశక్తి-వాల్మీకిపురం

పదేళ్లుగా నియోజకవర్గ ప్రజలకు అందుబాటులోని వ్యక్తులను ఓట్లు అడితే హక్కు లేదని ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. మండలంలోని కూరపర్తిలో ఆదివారం కూరపర్తి, మూగలమర్రి పంచాయతీ వైసిపి కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యకర్తలను ఉద్దేశించి ఎమ్మెల్యే చింతల మాట్లాడుతూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడిని ఎన్నుకోవడం ద్వారా వారికి మీ సమస్యలను చెప్పుకొని పరిష్కార దిశగా ముందు కెళ్లవచ్చునన్నారు. ప్రజలకు అందుబాటులో లేకుండా తెలంగాణలో ఉండి, ఎన్నికల సమయంలో మాత్రమే ఓట్ల కోసం నియోజకవర్గానికి వచ్చే నాయకులకు ఓట్లు వేయకూడదన్నారు. తెలంగాణలో ఉండే అన్నదమ్ములైన నల్లారి కిరణ్కుమార్రెడ్డి, కిషోర్ కుమార్ రెడ్డిలకు ఓట్లు అడిగే హక్కు లేదన్నారు. కరోనా కష్ట కాలంలో ప్రజలను పట్టించుకోకుండా తెలంగాణలో దాక్కొని ఉన్న అన్నదమ్ములు ఎన్నికల సమయంలో ప్రజల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారని, ఇలాంటి వ్యక్తులకు ఓట్లు వేస్తే మళ్లీ తెలంగాణకు వెళ్లి కూర్చుంటారే.. తప్ప ప్రజలకు సేవ చేయరని అన్నారు. అభివృద్ధి కోసం వైసిపిని ఆదరించాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ భాస్కర్, నాయకులు చింతల ఆనంద రెడ్డి, పులి శివారెడ్డి, రమేష్ రెడ్డి, యోగేంద్ర రెడ్డి, బివి రమణ, తిమ్మారెడ్డి, సివి రమణ, బాబు రెడ్డి, గంగయ్య, రమణ, సదానంద రెడ్డి, స్వామి రెడ్డి, రెడ్డెప్ప, మదనమోహన్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.